# కేసీఆర్ ఖేల్ ఖతం



- హుజూరాబాద్ ఉప ఎన్నిక ట్రైలర్ మాత్రమే
- ఈ ఎన్నికల్లో ప్రజలు పూర్తి సినిమా చూపిస్తారు
- బీజేపీతో దోస్తీ కోసం కేసీఆర్ ప్రాధేయపడ్డారు
- నిరాకరించడంతో నాపై కోపం పెంచుకున్నారు
- నాకు ఎదురుపడితే సంపద పోతుందని
- ఎవరో చెబితే నమ్మి నన్ను కలవడం లేదు
- కాంగ్రెస్‌కు ఓటేస్తే కేసీఆరే గద్దెనెక్కుతారు
- బీజేపీని గెలిపిస్తే బీసీని సీఎం చేస్తాం: మోదీ
- కోటి దీపోత్సవంలో పాల్గొన్న ప్రధాని

**యదార్థవాది, కరీంనగర్, మహబూబాబాద్, హైదరాబాద్, 27 నవంబరు :** ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ ఖేల్ ఖతమవుతుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. కరీంనగర్‌లోని హుజూరాబాద్ ఉప ఎన్నికలో ఫాంహౌస్ సీఎం కేసీఆర్‌కు ప్రజలు ట్రైలర్ చూపించారని, అసెంబ్లీ ఎన్నికల్లో పూర్తి సినిమా చూపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. బీజేపీ దేశాభివృద్ధికి తొలి ప్రాధాన్యం ఇస్తుందని, బీజేపీకి ఓటు వేయటం అంటే దేశం కోసం, అభివృద్ధి కోసం, దేశ ఆత్మగౌరవం కోసం వేసినట్లేనన్నారు. తెలంగాణలోపరివర్తన కనిపిస్తోందని ఇక్కడ మార్పు నిశ్చయమని, కాంగ్రెసను అడ్డుకొని బీఆర్‌ఎసను పరిగెత్తిస్తామన్నారు. వచ్చేది బీజేపీ సర్కారేనని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం కరీంనగర్, మహబూబాబాద్‌లో జరిగిన సకల జనుల విజయ సంకల్ప సభల్లో ప్రధాని మోదీ ప్రసంగించారు. నా తెలంగాణ కుటుంబ సభ్యులందరికీశుభాభివందనాలు అంటూ తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించారు. వేములవాడ రాజన్న, శాతవాహనులు, కాకతీయులు, మౌర్యుల కర్మభూమి కరీంనగర్ గడ్డకు నమస్కారాలు అంటూ కరీంనగర్ చరిత్రను గుర్తు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజలను మోసం చేసేందుకు ఎలాంటి అవకాశాన్ని వదిలిపెట్టవని.. అవినీతి, కుటుంబ రాజకీయాలు అంటే ఆ రెండు పార్టీలే గుర్తుకు వస్తాయని మోదీ విమర్శించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు గ్యారెంటీ లేదని, కాంగ్రెసకు ఓటు వేస్తే అవి కేసీఆర్‌ను గద్దెనెక్కించేందుకే ఉపయోగపడతాయన్నారు. ఆ రెండు పార్టీలు ఒక్కటేనని, వాటిని నమ్మి మోసపోవద్దన్నారు. ఉగ్రవాదం, వామపక్ష తీవ్రవాదంపై బీజేపీ ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటాయన్నారు. కేంద్రం తెలంగాణ అభివృద్ధి కోసం, కరీంనగర్ స్మార్ట్ సిటీ కోసం నిధులు ఇచ్చిందని మోదీ తెలిపారు. రైతులకు పీఎం కిసాన్ సన్మాన్ నిధి ద్వారా సాయం అందించామని, తెలంగాణలో పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తున్నామని మిగతా 3లో

## బీఆర్ఎస్, బీజేపీవి పెద్దల ప్రభుత్వాలు



- ప్రపంచంలో ధనిక పార్టీలు.. ప్రజల సమస్యలు తీర్చరు.. అదానీ రుణాలు మాఫీ చేశారు.. రైతులను మరిచారు
- ప్రాజెక్టులు పూర్తికాలే కానీ.. కేసీఆర్ జేబులు నిండాయి
- నాయనమ్మ, నాన్నను కోల్పోయాం.. అమరుల బాధలు తెలుసు
- బీఆర్ఎసది దొరల తెలంగాణ.. కాంగ్రెస్‌ది ప్రజా తెలంగాణ
- కాంగ్రెస్ అగ్ర నేత ప్రియాంక

**యదార్థవాది, యాదాద్రి, మహబూబ్‌నగర్/గద్వాల, 27 నవంబరు :** బీఆర్ఎస్, బీజేపీవి పెద్దల ప్రభుత్వాలని.. ప్రపంచంలోనే ధనిక పార్టీలని, ధనికుల కోసం అధికారంలో ఉండడమే వారి ధ్యేయమని కాంగ్రెస్ అగ్ర నేత ప్రియాంకగాంధీ అన్నారు. పదేళ్లలో పేదల సొమ్మును అదానీ, అంబానీల్లాంటి పెట్టుబడిదారులకు దోచిపెట్టాయని ఆరోపించారు. అదానీకి ప్రధాని మోదీ వేలాది కోట్ల రుణాలను మాఫీ చేసి రోజుకు రూ.1,600 కోట్లు సంపాదించుకునేందుకు పోర్టులు, ఎయిర్ పోర్టులు, కంపెనీలు అప్పగిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో రైతులకు పనికొచ్చే ఒక్క ప్రాజెక్టు కూడా కట్టలేదని.. వాటి పేరిట లెక్కలేనంత అవినీతితో కేసీఆర్ కుటుంబ సభ్యుల జేబులు నిండాయని విమర్శించారు. నిత్యావసర మిగతా 4లో

## సంగారెడ్డికి మెట్రో రైలు వస్తే..



### మీ దశనే మారిపోతది

### సీఎం కేసీఆర్

**యదార్థవాది, సంగారెడ్డి, 27 నవంబరు:** సంగారెడ్డి వరకు మెట్రో రైలు వస్తే మీ దశనే మారిపోతదని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. సంగారెడ్డికి బ్రహ్మాండమైన భవిష్యత్ ఉంటుందన్నారు కేసీఆర్. సంగారెడ్డి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. సంగారెడ్డి పట్టణం హైదరాబాద్‌లో అంతర్భాగం అయితా ఉన్నది. మెట్రో రావాల్సిన అవసరం ఉంటది. ఇస్నాపూర్ వరకు మొదటి దశలో, రెండో దశలో సంగారెడ్డి వరకు తీసుకురావాలని చింతా ప్రభాకర్ చెప్పారు. సంగారెడ్డికి మెట్రో వచ్చిందంటే మీ దశనే మారిపోతది. లాస్ట్ టైం బీఆర్ఎస్ క్యాండిడేట్‌ను ఓడగొట్టినా.. సంగారెడ్డి మీద నేను అలగలేదు. సంగారెడ్డికి మెడికల్ కాలేజీ తెచ్చిపెట్టాను. చింతా ప్రభాకర్ నా వెంబడి పడి ఇక్కడకు మెడికల్ కాలేజీ వచ్చేలా చేశారు. దాంతో పాటు నర్సింగ్, పారామెడికల్ కాలేజీలు వస్తున్నాయి. సంగారెడ్డికి బ్రహ్మాండమైన భవిష్యత్ ఉంటది అని కేసీఆర్ పేర్కొన్నారు.

### సంగారెడ్డితో నాకు ప్రత్యేక అనుబంధం..

ఇక్కడ మంచిగా పని చేసే ఎమ్మెల్యే ఉంటే, హైదరాబాద్ సంకలోకి వచ్చింది సంగారెడ్డి కాబట్టి కాలుష్య రహితమైన పరిశ్రమలు, విద్యాసంస్థలు వచ్చే అవకాశం ఉంటది. ఇప్పటికే కొన్ని వచ్చాయి. ఇంకా మిగతా 4లో

## మిగులు రాష్ట్రాన్ని ముంచేసిన కేసీఆర్!

- రూ.5 లక్షల 60 వేల కోట్ల అప్పుల్లోకి నెట్టారు
- ఇందిరను విమర్శించే అర్హత ఆయనకు లేదు
- హరీశ్ కోడ్ ఉల్లంఘన వల్లే 'బంధు' ఆగింది
- మెదక్ జిల్లా నర్సాపూర్ సభలో ఖర్గే



**యదార్థవాది, నర్సాపూర్, 27 నవంబరు:** ప్రజల సొమ్మును దోచుకోవడంలో, అబద్ధాలు చెప్పడంలో కేసీఆర్ సర్కారు దిట్ట అని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. మిగులు నిధులతో ఆర్థికంగా బలంగా ఉన్న తెలంగాణను కేసీఆర్ రూ.5 లక్షల 60 వేల కోట్ల అప్పుల్లోకి నెట్టారని మిగతా 2లో

## ఓటర్ల ప్రశాంతతకు భంగం కలిగించొద్దు

- గడువు ముగిశాక ప్రచారం చేయొద్దు
- బల్క్ ఎస్ఎంఎస్‌లు పంపొద్దు
- సీఈవో వికాస్‌రాజ్



**యదార్థవాది, హైదరాబాద్, 27 నవంబరు:** రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం ముగిశాక ఓటర్ల మిగతా 3లో

## కాంగ్రెసే ఫిర్యాదే రైతు బంధును ఆపింది

- మంత్రి హరీష్ రావు



**యదార్థవాది, జహీరాబాద్, 27 నవంబరు:** జహీరాబాద్ నియోజకవర్గం ఝురాసంగంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాణిక్ రావుకి మద్ధతుగా నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరై మంత్రి హరీశ్ రావు ప్రసంగించారు. మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు. అందరు కలిసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలి. జహీరాబాద్ లో వెలుగులు నింపింది మన కేసీఆర్. మంచి నీళ్లు ఇచ్చింది మన కారు గుర్తు. కరెంట్ మిగతా 7లో

## రాహుల్‌కి కిషన్ లేఖ

**యదార్థవాది, హైదరాబాద్, 27 నవంబరు:** కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీకి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ ఉద్యమ ఉవ్వెత్తున ఎగిసిన సమయంలో.. మీ అమ్మగారైన శ్రీమతి సోనియాగాంధీ యూపీఏ చైర్‌పర్సన్‌గా ఉండి కూడా.. దాదాపు 1200 మంది ఆత్మహత్య చేసుకున్నాక గానీ.. తెలంగాణ ఇవ్వలేదు. ఇది కాకుండా.. నాడు విద్యార్థి లోకం, ఉద్యోగ, ఉపాధ్యాయసంఘాలు, తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషిస్తుంటే.. వారికి మద్దతు తెలపాల్సింది పోయి, రాష్ట్ర ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించిన సీపీఎం, మజ్లిస్ పార్టీలతో మీరు జతకట్టారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. 1969లో జరిగిన తొలిదశ తెలంగాణ



మిగతా 5లో

## పున: ప్రారంభమైన లోకేశ్ యువగళం

**యదార్థవాది, రాజమండ్రి, 27 నవంబరు:** రాష్ట్రంలో మంత్రులకు కౌంట్ డౌన్ మొదలైందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. కోనసీమ జిల్లా రాజోలు మండలం తాటిపాకలో నిర్వహించిన బహిరంగ సభల్లో ఆయన మాట్లాడారు. తాను ఏ తప్పూ చేయలేదు కనుకే మళ్లీ ఇక్కడ నిలబడ్డానని పేర్కొన్నారు. 'టీడీపీ అధినేత చంద్రబాబును జైలుకు పంపితే నా పాదయాత్ర ఆగుతుంది అనుకున్నారు. వైసీపీ నేతలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా పాదయాత్ర ఆగదు. వ్యవస్థలను మేనేజ్ చేసి 53 రోజులు చంద్రబాబును జైల్లో పెట్టారు. నాపై కూడా సీఐడీ కేసులు పెట్టారు. ఇప్పట



మిగతా 6లో



యదార్థవాది, కోరుట్ల, 27 నవంబరు : కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ సమక్షంలో సోమవారం నాడు మెట్ పల్లిలోని పార్టీ కార్యాలయంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరారు . తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు , అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితుడినై బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు . కోరుట్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ గెలుపునకు తాను శాయశక్తులా కృషి చేస్తానని శేర్ నర్సారెడ్డి తెలిపారు.

## ప్రజల మనిషి రెడ్యానాయక్

**- కౌన్సిలర్ సంధ్యా రమేష్**



యదార్థవాది, డోర్నకల్ నవంబర్ 27: అభివృద్ధి కొనసాగాలంటే రెడ్యానాయక్ మరో మారు ఎమ్మెల్యే కావాలని పురపాలక ఆరో వార్డు కౌన్సిలర్ సంధ్యా రమేష్ అన్నారు.ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఓటు అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశాన్ని,రాష్ట్రాన్ని సుదీర్ఘ కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజల గురించి ఏనాడూ పట్టించుకోలేదని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 24 గంటల కరెంటు ఇస్తుందని తెలిపారు.సూర్యాపేట వ్యక్తి ప్రజలకు ఏమేరకు అందుబాటులో ఉంటాడో ఆలోచించాలని అన్నారు.ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని సూచించారు.కాంగ్రెస్ గెలిస్తే కరెంటు కష్టాలు తప్పవని హెచ్చరించారు.దేశంలో 24 గంటల కరెంటు ఇచ్చే ఏకైక రాష్ట్రం తెలంగాణయే అన్నారు.పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని వివరించారు. స్థానికుడు నిత్యం ప్రజల మధ్య ఉండే రెడ్యా నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో పుట్టల వెంకటేశ్వర్లు,నల్లబోలు శ్రీనివాస్, లింగన్న, వంశీ సాయి,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంద్!

- రైతుబంధు పంపిణీకి ఈసీ బ్రేకులు.. మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలే కారణం
- కోడ్‌ను ఉల్లంఘించారన్న ఈసీ..
- ఎన్నికల కోడ్ ముగిసే దాకా పంపిణీ నిలిపివేత
- ఈసీ పునరాలోచించాలన్న కేకే..
- డిసెంబరు 6న రైతుబంధు ఇస్తాం: హరీశ్‌రావు
- రైతుబంధును ఆపాలని కోరలేదు: కాంగ్రెస్..
- అభివృద్ధిని చూసి ఓర్వలేకే: కవిత
- తెలంగాణ మీడియాలో కర్ణాటక సర్కారు ప్రకటనలు.. ఈసీకి బీజేపీ ఫిర్యాదు

యదార్థవాది, న్యూఢిల్లీ/ హైదరాబాద్, 27 నవంబరు : తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు ముందు అధికార పార్టీ బీఆర్ఎసకుఊహించని షాక్ తగిలింది. రైతుబంధు పంపిణీకి ఇచ్చిన అనుమతిని భారత ఎన్నికల సంఘం(ఈసీఐ) ఉపసంహరించుకుంది. బీఆర్ఎస్ స్టార్ క్యాంపెయినర్, ఆర్థిక మంత్రి టీ.హరీశ్‌రావు రైతుబంధు గురించి చేసిన వ్యాఖ్యలు కోడ్‌ను ఉల్లంఘించడమేనని పేర్కొంటూ పంపిణీ ప్రక్రియకు బ్రేకులు వేసింది. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ వర్తించే వరకు రైతుబంధు పంపిణీని అమలు చేయకూడదని తేల్చిచెప్పింది. మంత్రి హరీశ్‌రావు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఏడో పేరాలోని నిబంధనలను.. అనుబంధ షరతులను ఉల్లంఘించారని సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వివరించింది. కమిషన్ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసి, సోమవారం మధ్యాహ్నం 3 గంటల్లోగా నివేదికను సమర్పించాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి(సీఈవో) వికాసరాజ్‌ను ఆదేశించింది.

ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించకుండా రైతులకు 24 నుంచి యాసంగి రైతు బంధును పంపిణీ చేస్తామని బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ నెల 18న అర్జీ పెట్టుకుంది. రైతుబంధు కొత్త పథకం కాదని, ఇప్పటికే కొనసాగుతున్న ఈ పథకంలో యాసంగికి రైతుల ఖాతాకు నిధులను బదిలీ చేసేందుకు అనుమతించాని విజ్ఞప్తి చేసింది. రైతు రుణమాఫీ, ప్రభుత్వ ఉద్యోగుల డీఏకు కూడా అనుమతి ఇవ్వాలని కోరగా.. ఈసీఐ రైతుబంధుకు మాత్రమే ఓకే చెప్పింది. ఈ నెల 28లోపు రైతుబంధును పంపిణీ చేయాలని సూచించింది. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతుబంధు పంపిణీకి విధించిన షరతులనే ఈసారి కూడా పాటించాలని పేర్కొంది. కొత్తగా లబ్ధిదారులను చేర్చవద్దని, పంపిణీలో రాజకీయ ప్రమేయం ఉండవద్దని, చెక్కుల ద్వారా పంపిణీ చేయవద్దంటూ పలు షరతులతో రాష్ట్రప్రభుత్వానికి ఈసీఐ అనుమతినిచ్చింది. తాజాగా ఆ అనుమతిని ఉపసంహరించుకోవడంతో.. 70 లక్షల మందికిపైగా రైతులు ప్రభుత్వ సాయం కోసం మరికొన్ని రోజులు వేచిచూడక తప్పని పరిస్థితి నెలకొంది. 2018 అసెంబ్లీ ఎన్నికలప్పుడు తప్ప బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో ఎన్నడూ రైతుబంధు యాసంగి నిధులను నవంబరులో విడుదల చేయకపోవడం గమనార్హం. అయితే.. ఈసీఐ తన నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కె.కేశవరావు కోరారు. ఈ మేరకు సీఈవో వికాసరాజ్‌కు విజ్ఞప్తి చేశారు. కోర్టులు ఎన్నికల విషయంలో జోక్యం చేసుకోలేవని, అందుకే కోర్టుకు వెళ్లలేమన్నారు.

ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు రాష్ట్ర శాసనసభకు ఈ నెల 30 న జరుగనున్న సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, ఈవిఎం యంత్రాల తరలింపు, కౌంటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు.

వీడియో సమావేశం ఆనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళలు, యువత, దివ్యాంగులను పోలింగ్ లో భాగస్వామ్యం చేసేలా, ఆ సందేశం స్పష్టంగా తెలిసేలా మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు..ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారులు సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికేతరులు వెళ్లేలా చూడాలని అన్నారు.

పోలింగ్ నిర్వహణకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, విధులు నిర్వహించే పోలింగ్



సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు కల్పించాలని అన్నారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ కు ఈ.వి.ఎం. యంత్రాల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని అన్నారు.

పోలింగ్ రోజు పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, మాక్ పోల్ నిర్వహించాలని, పోలింగ్ సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహించాలని, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని, జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ప్రతీ ఫిర్యాదు పై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎపిక్ కార్డుల పంపిణీ బూత్ స్థాయి అధికారులతో వెంటనే పూర్తిచేయాలని, రిజిస్టర్ లో ఏకనాలేదేమెంట్ తీసుకోవాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పూర్తిచేయాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, దివాకర, రిటర్నింగ్ అధికారులు నరసింహ మూర్తి, రాజేశ్వర్, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిల్వర్ సిటీగా కరీంనగర్

- ప్రధాని మోదీకి పిలిగ్రీ కళాకండాన్ని అందిస్తున్న బండి సంజయ్
- తెలంగాణలో బీజేపీ సర్కారు వస్తుంది
- కాళేశ్వరం అవినీతిని కక్కిస్తాం
- సకల జనుల విజయ సంకల్ప సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



యదార్థవాది, కరీంనగర్, 27 నవంబరు : కరీంనగర్ జిల్లాకు ఎంతో చారిత్రాత్మక నేపథ్యం ఉందని, కరీంనగర్‌ను సిల్వర్ సిటీగా మార్చుతామని దేశ ప్రధాని నరేంద్ర మోద అన్నారు. సోమవారం కరీంనగర్‌లోని ఎస్సారార్ కళాశాల మైదానంలో నిర్వహిం చిన సకల జనుల విజయ సంకల్ప సభలో ఆయన ప్రసంగించారు. నా తెలంగాణ కుటుంబ సభ్యులందరికి శుభాభివందనలు అంటు తెలుగులో ప్రసంగం ప్రారంభించిన మోదీ వేములవాడ రాజన్న, శాతవాహన, కాకతీయులు, మౌర్యుల కర్మభూమి కరీంనగర్ గడ్డకు నమస్కారాలు అంటూ కరీంనగర్ చరిత్రను గుర్తు చేశారు. సిల్వర్ ఫిలిగ్రీ కళకు కరీంనగర్ ప్రసిద్ధి చెందిందని మన్‌కీ బాత్‌లో కూడా ప్రస్తావించానన్నారు. స్వర్ణకారులు, కళాకారుల కోసం పీఎం విశ్వకర్మ యోజన ప్రవేశపెట్టామన్నారు. దీని ద్వారా పిలిగ్రీ కళాకారులకు శిక్షణ అందించి లక్షల రూపాయల రుణ అందించడానికి వీలు కలుగుతుందన్నారు. కరీంనగర్‌ను సిల్వర్ సిటీగా తీర్చిదిద్దేందుకు బీజేపీ కృషి చేస్తుందన్నారు.

### సంజయ్ సూపర్ ఫాస్ట్..

సంజయ్ సూపర్ ఫాస్ట్ మీరు ఆయన ఫాస్ట్‌ను అందుకోవాలన్నారు. సభకు వచ్చిన జనాన్ని చూస్తుంటే తెలంగాణ ఉజ్వల భవిష్యత్తు నాకు కనిపిస్తుందన్నారు. దేశ అభివృద్ధికి బీజేపీ మొదటి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఎవరైనా దేశం కోసం, అభివృద్ధి కోసం, దేశ ఆత్మగౌరవం కోసం ఓటు వేశామంటే అది బీజేపీకే వేశామని అర్థమవుతుందన్నారు. తెలంగాణలో పరివర్తన కనిపిస్తుందని, ఇక్కడ మార్పు నిశ్చయమన్నారు. కాంగ్రెస్‌ను అడ్డుకుని, బీఆర్ఎస్ పరిగెత్తిస్తామన్నారు. కాంగ్రెస్, కేసీఆర్ ప్రజలను మోసం చేసేందుకు ఎలాంటి అవకాశాన్ని వదిలిపెట్టవన్నారు. అవినీతి, కుటుంబ రాజకీయాలు అంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు గుర్తుకు వస్తాయన్నారు. కాంగ్రెస్ సభ్యులకు గ్యారెంటీ లేదని, కాంగ్రెస్‌కు ఓటు వేశామంటే కేసీఆర్‌ను గద్దెనెక్కించేందుకే అన్నారు. ఆ రెండు పార్టీలు ఒక్కటేనని వారిని నమ్మి మోస పోవద్దన్నారు. తెలంగాణాలో బీజేపీ అధికారంలోకి వస్తుందని, తొలి సీఎం బీసీ వర్గం నుంచే ఉంటారన్నారు. వచ్చే ఐదు సంవత్సరాలు తెలంగాణ ప్రగతి కోసం బీజేపీని ఆదరించాలన్నారు. కుటుంబ పాలనతో ప్రతిభకు ఎంతటి అన్యాయం జరుగుతుందో ఈ గడ్డను చూస్తే అర్థమవుతుందన్నారు. తెలంగాణ కళల స్వప్నాన్ని బీజేపీ సాధిస్తుందన్నారు. వచ్చే ఐదేళ్లలో బీజేపీ పాలనలో కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి సాధిస్తామన్నారు. ఈ గడ్డపై పుట్టిన పీవీ నర్సింహారావును కాంగ్రెస్ తీవ్రంగా అవమానించిందన్నారు.

### స్మార్ట్ సిటీ కోసం నిధులు ఇచ్చాం..

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం, కరీంనగర్ స్మార్ట్ సిటీకోసం నిధులు ఇచ్చిందన్నారు. కేసిర్ కరీంనగర్‌ను లండన్ చేస్తానని తప్పుడు వాగ్దానం చేశాడన్నారు. బీజేపీతోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కేసీఆర్ సాగునీటి పేరుతో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డాడన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి గురించి తెలంగాణాలోనే కాదు దేశం యావత్తు తెలుసన్నారు. చిన్న సన్నకారు రైతుల ఉసురు పోసుకున్న, ప్రాజెక్టుల్లో అవినీతికి పాల్పడ్డ కేసీఆర్‌కు సర్కారుకు శిక్ష పడేలా ఓటు వేయాలన్నారు. రైతులకు పీఎం కిసాన్ సన్మాన్ నిధి కింద సాయం చేశామని తెలిపారు. కేసీఆర్‌కు మూఢ నమ్మకాలు ఎక్కువని, మోదీని ఎదుర్కొంటే మీ సంపద మొత్తం పోతుందని ఎవరో చెప్పారని, అందుకే తనకు ఎదురు పడడం లేదన్నారు. కేసీఆర్ పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదని, కేంద్ర ప్రభుత్వం లక్షల ఇళ్లు మంజూరు చేసే వాటిని ఈ ప్రభుత్వం పేదలకు అందకుండా చేసిందన్నారు.

## అన్ని వర్గాలకు టోపి పెట్టిన కేసీఆర్ సర్కార్

- ధనవంతుడికి ,పేదవాడి మధ్య ధర్మపురిలో యుద్ధం
- కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్ కుమార్ ను గెలిపించాలని భార్య కాంతకుమారి ప్రచారం



యదార్థవాది, జగిత్యాల, 27 నవంబరు : పదేళ్ల అధికారంలో ఉన్న కేసీఆర్ సర్కార్ ఉద్యోగాలు, దళితబంధు, డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వకుండా అన్నివర్గాలకు టోపి పెట్టారని ధర్మపురి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భార్య కాంతకుమారి ప్రభుత్వ తీరును విమర్శించారు. సోమవారం కాంతకుమారి పెగడపల్లి మండలం బతికేపల్లి, గొల్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లో మహిళలు, నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా బతికేపల్లి ,గొల్లపల్లి లో కాంతకుమారి మాట్లాడుతూ 1,200 మంది బలిధనాలకు చలించిన సోనియాగాంధీ తెలంగాణా ఇచ్చిందని, తెలంగాణ ఇచ్చిన పార్టీని గెలిపించుకుందామని బతికేపల్లిలో పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలతో కాంతకుమారి అనిపించారు. కేసీఆర్ దొరల పాలనకు చరమగీతం పాడలని కాంతకుమారి పిలుపునిచ్చారు. ధర్మపురిలో ధనవంతుడైన మంత్రి కొప్పుల ఈశ్వర్, పేదవాడైన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల మధ్య ధర్మపురిలో మరోసారి యుద్ధం జరుగుతుందని ఇయుద్ధంలో అడబిడ్డలు ఆశీర్వదిస్తే లక్ష్మణ్ కుమార్ గెలుస్తాడని ,దొరలను ఓడించాలని విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు గెలిస్తే కరెంట్ ఉండదని బిఆర్ఎస్ నాయకులు మోసపూరిత మాటలు చెబుతున్నారని, 24 గంటలు కరెంట్ ఇస్తామని 500 రూపాయల బాండ్ పేపర్ తీసుకువచ్చి మీరు పెట్టిన తర్వాత కాంగ్రెస్ నాయకులం కూడా సంతకం పెడతామని దీనికి మీరు సిద్ధమా అని కాంతకుమారి సవాల్ విసిరారు.

కేసీఆర్ ప్రభుత్వానికి బదులు వద్దు బార్ షాపులు ముద్దు అన్న చందంగా గ్రామ, గ్రామన బెల్ట్ షాపులు పెట్టి తాగుబోతుల తెలంగాణా చేశాడని ఆరోపించారు.2018 లో కేసీఆర్ దొరగారి ఆదేశాలతో అధికారులు గెలిచిన లక్ష్మణ్ కుమార్ ను కాదని మోసంచేసి కొప్పుల ఈశ్వర్ దొరను గెలిపించారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష్మణ్ కుమార్ డబ్బులు సంపాదించడానికి ఎన్నికల్లో నిలబడలేదని ప్రజాసేవ చేయడానికేనని , ఎన్నికల ఖర్చుల కోసం ఇళ్ళు, బంగారం కుదువబెట్టామని , మా దగ్గర డబ్బులు లేవని చెబుతూ ఈసారి లక్ష్మణ్ కుమార్ ను గెలిపించాలని బతికేపల్లిలో కాంతకుమారి కంట నీరు పెడుతూ కొంగు చాచి ఓట్లు అభ్యర్థించారు. ధర్మపురి ధర్మానికి నిలయమని ఈసారి ధర్మమే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బతికేపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి మాట్లాడుతూ నేను కాంగ్రెసు పార్టీ సర్పంచ్ అయినందున మంత్రి కొప్పుల ఈశ్వర్ కక్ష కట్టి గ్రామానికి అభివృద్ధి నిధులు ఇవ్వకుండా గ్రామాభివృద్ధిని అడ్డుకున్నాడని మంత్రిపై నిప్పులు చెరిగారు.10 ఏళ్ళు నమ్మి మోసపోయి గోసపడ్డాం ఇక బి ఆర్ ఎస్ పార్టీని రాష్ట్రంలో బొందపెట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మహిళలు బతుకమ్మ అడగా, పులి వేషాలు ప్రచారంలో ఆకర్షణగా నిలిచాయి. సమావేశంలో ఎంపిటిసి లచ్చయ్య, నాయకులు కృష్ణహరి,తాటిపర్తి ప్రభాకర్ రెడ్డి, సుధీర్, మమత రెడ్డి, రాజేందర్ రెడ్డి, రాములు గౌడ్, కస్తూరి శ్రీనివాస్, శేఖర్ గౌడ్, మహిపాల్ రెడ్డి, మల్లారెడ్డి, పెద్ద ఎత్తున మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.



యదార్థవాది, డోర్నకల్ నవంబర్ 27: తెలంగాణ ఉద్యమంలో 1200 మంది ఆత్మ బలిదానాలతో ఏర్పడిన ప్రత్యేక రాష్ట్రంలో నిరుద్యోగులు రోడ్డున పడ్డారని నిరుద్యోగ జేఏసీ వైస్ చైర్మన్ రవీందర్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం విలేఖల సమావేశంలో మాట్లాడారు.నీళ్లు,నిధులు,నియమకాలే నినా దంగా ఉద్యమించి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అడుగడుగునా అన్యాయమే జరుగుతుందన్నారు.రెడ్యానాయక్, ఎంపీ కవిత ఏనాడైనా నిరుద్యోగుల గురించి మాట్లాడారా అని ప్రశ్నించారు.అధికార మార్పిడితోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రామచందర్ నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఓయూ జేఏసీ దారావత్ సురేష్ నాయక్,ఆల్ ఇండియా ట్రైబల్ స్టేట్ ప్రెసిడెంట్ సురేష్ నాయక్,రాము నాయక్, చందులాల్,కృష్ణ,అశోక్,ప్రవీణ్ తదితరులున్నారు.

## స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ సెకండ్ క్లాస్‌గా కొప్పుల శంకర్



యదార్థవాది, డోర్నకల్ నవంబర్ 27: డోర్నకల్ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది కొప్పుల శంకర్ మహబూబాబాద్ జిల్లా కోర్టులో గత కొన్ని ఏళ్లుగా విధులు నిర్వర్తిస్తున్నారు.దీంతో స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ సెకండ్ క్లాస్‌గా హనుమకొండ జిల్లా పరకాల కోర్టుకు నియమితులయ్యారు. కొప్పుల శంకర్ గతంలో మహబూబాబాద్ కోర్టులో జిల్లా న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శిగా,వైస్ ప్రెసిడెంట్ గా ఆదర్శవంతమైన విధులు నిర్వర్తించారు.సహా న్యాయవాదులు శంకర్ ను అభినందించారు.

## నేటి నుంచి వైన్స్ బంద్



యదార్థవాది, హైదరాబాద్, 27 నవంబరు: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి 30వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మద్యం అమ్మకాలు నిలిపివేయనున్నారు.ఈ విషయంపై వైన్స్, బార్ల యజమానులకు కేంద్ర ఎన్నికల సంఘం ముందస్తు సమాచారం ఇచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని మద్యం దుకాణాల యజమానులను రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ అప్రమత్తం చేసింది. ఎన్నికలను సజావుగా నిర్వహించే క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలను పాటించకపోతే.. లైసెన్సులు రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

## మిగులు రాష్ట్రాన్ని ముంచేసిన కేసీఆర్!

(మొదటి పేజీ తరువాయి భాగం)

విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట రూ.లక్ష కోట్లు, ఔటర్ రింగురోడ్డు పేరిట రూ.30 వేల కోట్లు, ధరణి పేరిట భూములు దోచుకున్నారని మండిపడ్డారు. మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డికి మద్దతుగా చిన్నగొట్టిముక్ల సమీపంలో నిర్వహించిన బహిరంగ సభకు ఖర్గే ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గొప్పనాయకురాలిగా పేరు తెచ్చుకున్న ఇందిరాగాంధీని విమర్శించే స్థాయి కేసీఆర్‌కు లేదన్నారు. సోనియాగాంధీ తెలంగాణ ఇవ్వకపోతే కేసీఆర్‌తో పాటు ఆయన కుటుంబం ఇప్పుడు అనుభవిస్తున్న పదవులు దక్కేవేనా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు జోడో యాత్ర చేసి అన్నివర్గాల ప్రజలతో మమేకమై వారి సాదకబాధకాలను తెలుసుకున్న నాయకుడని.. అదే కేసీఆర్‌కు ప్రజలు రెండుసార్లు అవకాశమిచ్చినా ఏనాడు పేదలను కలవడని విమర్శించారు. ఆయన కేవలం ఫాంహౌసకే పరిమితమై బడా వ్యక్తులను, ఇసుక మాఫియా, భూమాఫియా చేసే వారిని మాత్రం కలుస్తాడని ఎద్దేవా చేశారు. రైతుబంధు రాకుండా చేశామని కాంగ్రెసపై అభాండాలు వేసి బీఆర్ఎస్ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని ఖర్గే మండిపడ్డారు. కేసీఆర్ అల్లుడు హరీశ్‌రావు కోడ్ ఉల్లంఘించినందునే ఎన్నికల కమిషన్ రైతుబంధు నిలిపివేసిందన్న విషయం రైతులు తెలుసుకోవాలన్నారు. కాంగ్రెస్ ఎప్పుడూ రైతుల పక్షమేనని, రైతులకు అన్యాయం జరగనివ్వబోమని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఏర్పడితే ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని వెల్లడించారు. 'దళిత ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి అధికారంలోకి రాగానే కేసీఆర్ తానే కుర్చీలో కుర్చున్నారు. దళితులకు మూడెకరాలు, ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి మోసం చేశారు. అబద్ధాలాడటంలో కేసీఆర్‌ను మించిన నాయకుడు దేశంలోనే లేరు. కేంద్రంలోని మోదీ సర్కారు కూడా ఏడాదికి2లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పి ఒక్కటీ ఇవ్వలేదు. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే నిర్దేశించిన గడువు లోపు 13 కేటగిరీల్లో ఉద్యోగాలను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తాం' అని ప్రకటించారు.



యదార్థవాది, భద్రాచలం, 27 నవంబరు : కుంజ ధర్మను భద్రాచలం నియోజకవర్గం లో గెలిపించి ఆదివాసీల బడుగు బలహీన వర్గాల గొంతుకగా అసెంబ్లీలో నిలుపాలని మాజీ ఐఏఎస్ రామచంద్రులు , రాష్ట్ర మహిళా మోర్చా విభాగ నాయకురాలు లక్ష్మి సుకన్య లు పిలుపు నిచ్చారు.గిరిజన ఆదివాసీల వాయిస్ వినిపించాలంటే పంజా ధర్మ కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గం లో శాసనసభ బిజెపి అభ్యర్థి కుంజ ధర్మాగెలుపే లక్ష్యంగా ప్రచారంలో మాజీ ఐఏఎస్ రామచంద్రులు, రాష్ట్ర మహిళా మోర్చా విభాగ నాయకురాలు లక్ష్మి సుకన్య లు తమ ప్రచరాన్ని ముమ్మరం చేసారు.వీరి ప్రచారం తో భద్రాచలం నియోజకవర్గం బిజెపి పార్టీలో కొత్త జోష్ నింపారు.లక్ష్మి సుకన్య ప్రచార కార్యక్రమంలో భాగస్వాములై పలు గ్రామాల యువతీ యువకులను తనదైన శైలిలో మాట్లాడి తనకు ఆకర్షితులుగా నిలుస్తున్నారు కుంజ ధర్మను భద్రాచలం నియోజకవర్గం లో గెలిపించి ఆదివాసీల బడుగు బలహీన వర్గాల గొంతుకగా నిలిచి అసెంబ్లీలో గిరిజన ఆదివాసీల వాయిస్ వినిపించాలంటే పంజా ధర్మ కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు.

## అన్నీ వర్గాలు మా వెంటే

యదార్థవాది, సికింద్రాబాద్, 27 నవంబరు : అన్ని మతాలు, కులాల తోపాటు అన్ని వర్గాల ప్రజలు తమ వెంటే ఉన్నారని, సికింద్రాబాద్ అసెంబ్లీ సిట్ తనదేనని ధీమా వ్యక్తం చేశారు సికింద్రాబాద్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్..ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ లోని సీతాపల్ మండి, బౌద్ధ నగర్ లో క్రిస్టియన్, ముస్లిం మైనారిటీలు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న పద్మారావు నవంబర్ ముప్పైవ తేదిన జరిగే ఎన్నికల్లో అత్యదిక ఓట్లు గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు..

## జగిత్యాలలో నడ్డా ప్రచారం

యదార్థవాది, జగిత్యాల, 27 నవంబరు : జగిత్యాల పట్టణంలో బీజేపీ అభ్యర్థి డాక్టర్ బోగ శ్రావణికి మద్దతుగా నిర్వహించిన రోడ్ షో లో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొన్నారు. జగిత్యాలలో బోగ శ్రావణిని గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్, భారాస ఒకటేనని విమర్శించారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ను గద్దె దించాలన్నారు. వచ్చేది భాజపా ప్రభుత్వమని.. పేదలకు న్యాయం జరుగాలంటే భాజపాను గెలిపించాలని కోరారు.

## నేటితో ప్రచారానికి తెర

**గజ్వేల్‌లో ముగించనున్న ముఖ్యమంత్రి కేసీఆర్**
**సాయంత్రం 5 గంటల వరకే ఎన్నికల ప్రచారం**
**13 నియోజక వర్గాల్లో గంట ముందే ముగింపు**
**ఓటర్ల ప్రశాంతతకు భంగం కలిగించొద్దు: సీఈవో**



యదార్థవాది, హైదరాబాద్, 27 నవంబరు: రాష్ట్ర శాసన సభ ఎన్నికల ప్రచార ఘట్టానికి మంగళవారంతో తెరపడనున్నది. పోలింగ్‌కు 48 గంటల ముందే ప్రచారాన్ని ముగించాలని ఎన్నికల నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. దీంతో రాష్ట్రంలోని 106 నియోజకవర్గాల్లో మంగళవారం సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగియనున్నది. మిగిలిన 13 నియోజకవర్గాల్లో ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా సాయంత్రం 4 గంటలకే ప్రచారం ముగుస్తుంది. ప్రచార గడువు ముగియగానే నియోజకవర్గాల నుంచి స్థానికేతర నాయకులు వెళ్లిపోవాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. గురువారం జరుగనున్న ఈ ఎన్నికల్లో విజయం కోసం అన్ని పార్టీలు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. బీఆర్ఎస్ విజయం కోసం పార్టీ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్‌తోపాటు వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రచారాన్ని హోరెత్తించారు. సీఎం కేసీఆర్ మంగళవారం గజ్వేల్‌లో ఎన్నికల ప్రచారాన్ని ముగించనున్నారు. గత ఎన్నికల సమయంలో చివరి సభను గజ్వేల్‌లో పెట్టిన సీఎం కేసీఆర్.. ఈసారి కూడా అదే అనవాయితీని కొనసాగించనున్నారు.

## ఓటర్ల ప్రశాంతతకు భంగం కలిగించొద్దు

(మొదటి పేజీ తరువాయి భాగం)

మానసిక ప్రశాంతతకు ఎలాంటి భంగం కలిగించరాదని, సినిమా హాళ్లతోపాటు టీవీలు, ఇతర ప్రచార సాధనాల ద్వారా ఎన్నికలకు సంబంధిం చిన అంశాలను ప్రదర్శించకూడదని సీఈవో వికాస్‌రాజ్ అన్ని రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు స్పష్టం చేశారు. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేం దుకు, దెబ్బతీసేందుకు ఉద్దేశించిన ఏ చర్య అయినా దీని పరిధిలోకి వస్తుందని సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రచార పర్వం ముగిసినప్పటి నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు ఎలక్ట్రానిక్ మీడియాలో ఎలాంటి రాజకీయ ప్రకటనలు ప్రసారం చేయకూడదని, ఓపీనియన్ పోల్స్, చర్చా కార్యక్రమాలు, విశ్లేషణలు, విజువల్స్, సౌండ్ బైట్స్ విషయంలో నిబంధనలు పాటించాలని తెలిపారు. ఈ నెల 29, 30 తేదీల్లో రాజకీయ నాయకులు ఎన్నికలకు సంబంధించిన ఇంటర్వ్యూలు ఇవ్వరాదని, పత్రికా గోష్ఠులు నిర్వహించరాదని, బల్ ఎస్ఎంఎస్‌లు పంపకూడదని స్పష్టం చేశారు. మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు విజ్ఞతతో నిర్భయంగా ఓటు వేయాల్సిన ఆవశ్యకతను ఓటర్లకు వివరించాలని మీడియాకు విజ్ఞప్తి చేశారు.

గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం మెరుగుపరచామని అంబర్పేట బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్ అన్నారు. సోమవారం ఆయన అంబర్ పేట ప్రేమ్ నగర్ ప్రాంతంలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్న మధ్య తరగతి బడుగు బలహీన వర్గాలు నివసించే అంబర్పేట ప్రేమ్ నగర్ పటేల్ నగర్ ప్రాంతాల్లో చిన్నపాటి వర్షానికే ముంపుకు గురవుతూ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని అనేక ఏళ్ళుగా ఈ సమస్య పట్టిపీడిస్తున్న గతంలో పనిచేసిన శాసనసభ్యులు వీటిపై దృష్టి సారించలేదని కెసిఆర్ గారి సూచనలతో మంత్రి కేటీఆర్ గారి సహకారంతో నియోజకవర్గంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడానికి కోట్లాది రూపాయలు వెచ్చించి శాశ్వత పరిష్కారం కల్పించామని ఇది గమనించిన ప్రజలు కచ్చితంగా తిరిగి తమకు ఓటు వేస్తామని ప్రచారంలోకి వెళ్తున్న తమకు ఎదురొచ్చి చెబుతున్నారని ఆయన అన్నారు.



నియోజకవర్గ సరిహద్దులు సమస్యలు కూడా సరిగా తెలియని అభ్యర్థులు ఎన్నికల సమయంలో వచ్చి ఓట్లు అడిగితే వారికి ప్రజలే సరైన గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డివిజన్ కార్పొరేటర్ విజయకుమార్ గౌడ్ డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ సిద్ధార్థ ముదిరాజ్బీ ఆర్ఎస్ సీనియర్ నాయకులు లవంగ ఆంజనేయులు వంజరి నాగరాజు దొరే గంగరాజు కరిపే చంద్రశేఖర్ పెట్టేర్ రాజు తదితరులు ఉన్నారు.

# కేసీఆర్ ఖేల్ ఖతం

(మొదటి పేజీ తరువాయి భాగం)

పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టుల పేరుతో కేసీఆర్ పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని, కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి గురించి యావత్తు దేశానికీ తెలుసన్నారు. చిన్న, సన్నకారు రైతుల ఉసురు పోసుకుని నిర్మిస్తున్న ప్రాజెక్టుల్లో అవినీతికి పాల్పడ్డ కేసీఆర్‌కు శిక్ష పడేలా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ బీజేపీతో దోస్తీ చేయడానికి ఓసారి ఢిల్లీకి వచ్చి ప్రాధేయపడ్డారని.. కానీ, తెలంగాణ ప్రజలకు వ్యతిరేకంగా పనిచేసేది లేదంటూ తాను తిరస్కరించడంతో తన మీద కోపం పెంచుకున్నారని ప్రధాని తెలిపారు. అప్పట్నుంచి తనను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని చెప్పారు. కేసీఆర్‌కు మూఢనమ్మకాలు ఎక్కువని, మోదీకి ఎదురుపడితే నీ సంపద మొత్తం పోతుందని ఎవరో చెప్పారని, అందుకే తనకు ఎదురుపడటం లేదని ప్రధాని తెలిపారు. ప్రజాధనంతో కట్టిన సచివాలయాన్ని మూఢనమ్మ కాలతో సర్వనాశనం చేశారని విమర్శించారు. అవినీతి, పేపర్ లీకేజీలపై విచారణ జరిపించి కేసీఆర్‌ను జైలుకు పంపడం ఖాయమన్నారు. ఫాం హౌస్ సీఎం మనకు అవసరమా అని ప్రధాని ప్రశ్నించారు. తెలంగాణలో బీఆర్ఎసకు చివరి రోజులు వచ్చాయని, కేసీఆర్‌ను ఫాంహౌసకు పరిమితం చేసే సమయం వచ్చేసిందని చెప్పారు. తెలంగాణలో బీజేపీ విజయభేరీ మోగించి, అధికారంలోకి రానుందని మోదీ జోస్యం చెప్పారు. డబుల్ ఇంజన్ సర్కార్‌లో బీసీ నేతను ముఖ్యమంత్రిని చేస్తామని, అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు.

### ఆయన ఇవ్వడు.. మేం ఇచ్చేది దక్కనివ్వడు

పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేసీఆర్ ప్రభుత్వం ఇవ్వలేదని, కేంద్రం మంజూరు చేసిన ఇళ్లను కూడా పేదలకు దక్కకుండా అడ్డుకున్నదని మోదీ ఆరోపించారు. ఇలాంటి ప్రభుత్వాన్నిప్రతి పేద వ్యక్తి శిక్షించాలన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పెట్రోల్, డీజీల్ ధరలు తక్కువగా ఉన్నాయని, ఇక్కడి బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం పెట్రోల్ డీజీల్ రూపంలో ప్రజల నుంచి డబ్బులను లూటీ చేస్తుందన్నారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటైన తొలిరోజే పెట్రోల్ బంకులో దాని ఫలితం కనిపిస్తుందన్నారు. కాంగ్రెస్ వస్తే ప్రతి సంక్షేమ పథకంలో దోపిడీ జరుగుతుందని, ఒక రోగాన్ని తగ్గించేందుకు బీఆర్ఎసను కాదని కాంగ్రెసకు ఓటు వేస్తే మరొక కొత్త రోగాన్ని తెచ్చుకోవడమే అన్నారు. బీజేపీ, మోదీపై భరోసా చూ పండని విజ్ఞప్తి చేశారు. బండి సంజయ్ సూపర్ ఫాస్ట్ అని.. మీరు ఆయన ఫాస్ట్‌ను అందుకోవాలన్నారు. సభకు వచ్చిన జనాన్ని చూస్తుంటే తెలంగాణ ఉజ్వల భవిష్యత్తు తనకు కనిపిస్తుందని మోదీ చెప్పారు.

### బీజేపీతోనే సామాజిక న్యాయం

బీజేపీతోనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ప్రధాని చెప్పారు. మాదిగలకు జరిగిన అన్యాయాన్ని గుర్తించి ఎస్సీ వర్గీకరణ కోసం కసరత్తు చేపట్టామని గుర్తు చేశారు. గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీసంత్ సేవాలాల్ జయంతి ఫిబ్రవరి 23వ తేదీ నుంచి ఏడాది పాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించామని చెప్పారు. సంచార జాతుల కోసం కేంద్రం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసిందన్నారు. హైదరాబాద్‌లో రాంజీ గోండు, సేవాలాల్ మ్యూజియంలను ఏర్పాటు చేస్తున్నామని, సమ్మక్క-సారలమ్మ జాతరకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ములుగులో సమ్మక్క-సారలమ్మ గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

### సంస్కృతికి, ఆధ్యాత్మికతకు తెలంగాణ పుట్టినిల్లు

సంస్కృతీ సంప్రదాయాలు, ఆధ్యాత్మికతకు తెలంగాణ పుట్టినిల్లు అని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. రామప్ప దేవాలయం, భద్రాచలం సీతారామచంద్రస్వామి, జోగులాంబ అమ్మవారి ఆలయాలు ప్రపంచ ప్రసిద్ధి గాంచాయని గుర్తు చేశారు. బోనాలు, బతుకమ్మ, సమ్మక్క సారక్క వంటి పండుగలు ఇక్కడి సంస్కృతిని ప్రతిబింబిస్తాయన్నారు. తెలుగు ప్రజల మధ్యకు రావడం తనకు సంతోషంగా ఉందని మోదీ పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న కోటి దీపోత్సవం కార్యక్రమానికి మోదీ సోమవారం విశిష్ట అతిథిగా హాజరై ప్రసంగించారు. శ్రీశైలం నుంచి వేములవాడ వరకు.. తిరుపతి నుంచి యాదాద్రి వరకు తెలుగు రాష్ట్రాలు ఆధ్యాత్మికతకు నెలవుగా మారాయని చెప్పారు.

### హైదరాబాద్‌లో మోదీ రోడ్ షో

ఎన్నికల ప్రచారం తుది అంకానికి చేరుకుంటున్న వేళ ప్రధాని మోదీ హైదరాబాద్‌లో రోడ్ షో నిర్వహించారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్ నుంచి మొదలైన ఈ ర్యాలీ.. చిక్కడపల్లి, నారాయణగూడ ఫ్లైఓవర్, వైఎంసీఏ మీదుగా కాచిగూడలోని వీర్ సావర్కర్ విగ్రహం వరకు సాగింది. సాయంత్రం 5.33 గంటల నుంచి 6.21 గంటల వరకు.. దాదాపు 2.5 కి.మీ మేర సాగింది. భారీ కాన్వాయ్‌తో ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌కు చేరుకున్న ప్రధానికి.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఎంపీ లక్ష్మణ్ స్వాగతం పలికారు. మార్గమధ్యలో ఏర్పాటు చేసిన వేదికల ద్వారా పలు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన అభ్యర్థులు ప్రధానికి ఆహ్వానం పలికారు. ప్రధాని మోదీ.. కిషన్‌రెడ్డి, లక్ష్మణ్‌తో కలిసి ప్రత్యేక వాహనంలో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. దారి పొడవునా పార్టీ శ్రేణులు ప్రధానిపై పూల వర్షం కురిపించాయి. రోడ్‌షోకు మద్దతు తెలిపేందుకు ఎంఆర్‌పీఎస్, జనసేన పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు. రోడ్ షో నేపథ్యంలో ఆర్టీసీ క్రాస్‌రోడ్స్, చిక్కడపల్లి, నారాయణగూడ, కోఠి మెట్రో స్టేషన్లను మూసివేశారు. కాగా, గురునానక్ జయంతిని పురస్కరించుకుని అమీర్‌పేటలోని గురుద్వారాను ప్రధాని మోదీ సందర్శించారు.

# చొప్పదండిలో "హస్తం" హవా

- కాంగ్రెసు ఆరు గ్యారంటీలతో అందరికి లబ్ది
- పల్లె, పల్లేనా "మేడిపల్లి సత్యం"ను ఆదరిస్తున్న జనం
- నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామంటూ సత్యం ప్రచారం

యదార్థవాది,జగిత్యాల, 27 నవంబరు: చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గం ఓటర్లు ఒక్కసారి గెలిచిన అభ్యర్తిని మరోసారి అవకాశం ఇవ్వకుండా మారుస్తూ విలక్షణమైన తీర్పు ఇస్తూ మార్పు కోరుతారు. అసెంబ్లీ ఎన్నికల తేదీ గడువు సమిపిస్తున్న కొద్ది చొప్పదండి నియోజకవర్గంలో కాంగ్రెసు పార్టీ ప్రచారంలో దూసుకు పోతూ రోజు, రోజుకు గ్రాఫ్ పెంచుకుంటుంది. ఇప్పటికే నియోజక వర్గం పరిధిలోని చొప్పదండి, రామడుగు, గంగాధర, బోయినిపెల్లి, మాల్యాల, కోడీమ్యాల మండలాల్లోని మండల కేంద్రాలు, మారుమూల పల్లెల్లో కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం పర్యటించగా ప్రజలు,ముఖ్యంగా మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలుకి వీర తిలకం దిద్దుతూ అక్కున చేర్చుకుంటూ సత్యం అన్నను గెలిపించుకుంటామని భరోసా ఇస్తున్నారు. గడపగడపకు వెళ్లి ప్రజలను కలుస్తున్నారు. నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ నాయకులతో కలిసి సత్యం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల అభయహస్తం గురించి ఓటర్లకు వివరిస్తూ ఆశీర్వాదం తీసుకుంటున్నారు. సత్యం ప్రచారానికి గ్రామాల్లో మహిళలు, పిల్లా పాపలతో భారీగా తరలివచ్చి బోనాలతో స్వాగతం పలికారు. గడిచిన పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే రవిశంకర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదంటూ విమర్శిస్తూ నాకు అవకాశం ఇస్తే సంక్షేమ పథకాలు , నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని చెబుతూ ప్రచారంలో ఇతర పార్టీల అభ్యర్థుల కంటే వేగంగా దూసుకుపోతున్నారు. 10 ఏళ్ళల్లో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజలను నట్టేటా ముంచి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని, బిఆర్ఎస్ ఎమ్మెల్యే, నాయకులు చెప్పే మాటలు నమ్మి మోసపోకనీడంటూ ఓటర్లకు వివరిస్తూ తెలంగాణా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని సత్యం కోరుతున్నారు.

ఎమ్మెల్యేపై మళ్ళీ జాలి చూపించినట్లయితే మీరే గోస పడుతారని చెబుతూ, ఓడినా, గెలిచినా చొప్పదండి ప్రజలకు



అందుబాటులో ఉంటున్నానని సత్యం వివరిస్తు ఈసారి ఆశీర్వదించి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు . రైతులు, యువకులు, మహిళలు, నిరుద్యోగులు, బీసీ, మైనార్టీ, ఎస్టీ, వర్గాలకు సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత ఇస్తూ ప్రతి దళిత కుటుంబంలో దళిత బందు వెలుగులు నింపుతామని చెబుతూ సత్యం ఓట్లు అభ్యర్థిస్తున్నారు. నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని, విద్య, వైద్యం, ఇళ్ళు లేని పేదవారికి ఇళ్ళు,అర్హులందరికీ పింఛన్లు, కొత్తగాచేస్తున్న బీడీ కార్మికులకు పింఛన్లు, మహిళలకు 2500 ఆర్థిక భరోసా, వరికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 బోనస్ , ఇంటికి 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 కే సిలిండర్ , మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం 5 లక్షల సాయం, ఆరోగ్య భీమా వంటి పథకాలు కాంగ్రెసు అధికారంలోకి రాగానే అమలు చేస్తామన సత్యం చెబుతూ ప్రచారంలో అన్ని వర్గాల ప్రజలనుండి సత్యం ఆశీర్వాదం తీసుకుంటున్నారు. కాంగ్రెసు పార్టీ ఆరు గ్యారంటీలు అన్ని వర్గాలకు లబ్ది చేకురెవిధంగా ఉన్నాయని ,కాంగ్రెసు పార్టీతోనే తెలంగాణా అభివృద్ధి చెందుతుందనీటు ఓటర్లను కోరుతున్నారు. బిఆర్ ఎస్, బీజేపీ పార్టీలు రెండు ఒక్కటేనని వాటిని నమ్మకండని,మీ వాడిగా, కుటుంబ సభ్యునిగా భావించి చేతి గుర్తుకు ఓటువేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపిస్తే మీకు అండగా ఉంటానని కాంగ్రెసు అభ్యర్థి మేడిపల్లి సత్యం ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు.



యదార్థవాది, సికింద్రాబాద్, 27 నవంబర్: ఆర్యవైశ్య కులస్తులకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ కాబట్టే తాము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్మన్ అమరవాది లక్ష్మినారాయణ అన్నారు.ఈరోజుతెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలోకాంగ్రెస్ పార్టీలో తెలంగాణ టీఎఎఅ మాజీ చైర్మన్ అమరవాది లక్ష్మి నారాయణ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తాటిపల్లి వెంకటేశం ఆర్యవైశ్య మహిళావిభాగ్ అదనపు ప్రధాన కార్యదర్శి నల్లమల్ల సామ్రాజ్యలక్ష్మి వారి బృందం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమములో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకులు కొండ్లె మల్లికార్జున్ ,వూరే లక్ష్మణ్ ,ఆలంపల్లి శ్రీనివాస్ బచ్చు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆర్యవైశ్యులకు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎంతో గుర్తింపునిచ్చిన కాంగ్రెస్ పార్టీకి కులస్తులంతా మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు.

## బీఆర్ఎస్ అభ్యర్దిని అడ్డుకున్న నందిమల్ల గ్రామస్థులు

యదార్థవాది, నారాయణ్ పేట, 27 నవంబరు : నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గం నందిమల్ల గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డికి నిరసన సెగ తగిలింది. గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా ప్రచారని అడ్డుకున్నారు నందిమల్ల గ్రామస్తులు. గ్రామంలో తాగునీరు, విద్యుత్, కనీసం రోడ్డు సౌకర్యం కూడా కల్పించకుండా మా ఊరికి ఎందుకు వచ్చావు అని నిలదీసారు. కాసేపు గ్రామస్తులు, కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. పోలీసుల బందోబస్త్ కార్యకర్తల మధ్య ప్రచారం కొనసాగింది.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ గోత్రాలు ఒక్కటే

- కేసీఆర్‌ను గెలిపించేందుకే రేవంత్ కామారెడ్డిలో పోటీ
- బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అని అంటే చెప్పుతో కొట్టండి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి
- చీకటి ఒప్పందాలు బయటపడ్డాయని రాహుల్‌కు లేఖ



యదార్థవాది, హైదరాబాద్, 27 నవంబరు: రైతు బంధుపై కాంగ్రెస్ నాటకాలకు అవకాశం ఇచ్చిందే బీఆర్ఎస్ అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రైతులపై బీఆర్ఎసకు చిత్తశుద్ధి ఉంటే నోటిఫికేషన్‌కు ఒక రోజు ముందు ఇస్తే ఏమయ్యేది? అని ప్రశ్నించారు. "కాంగ్రెస్, బీఆర్ఎస్ డీఎన్ఏ, గోత్రాలు ఒక్కటే. వాటి చరిత్ర ఒకటే. వారిది డూప్ ఫైటింగ్. కాంగ్రెస్ అభ్యర్థుల్లో సగంమందికి కర్ణాటక ప్రభుత్వం డబ్బు సమకూరుస్తుంటే, మిగతావారికి సీఎం కేసీఆర్ ఇస్తున్నారు. ఆవు ఎక్కడ మేసినా.. పాలు ప్రగతిభవన్‌లో ఇస్తే చాలు అన్నట్లు ఆ రెండు పార్టీలు తెరవెనుక సహకరించుకుంటున్నాయి" అని విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనన్న రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. ఆయనంత చేతగాని నేత దేశంలో ఇంకెవరూ లేరని.. పార్టీ అధ్యక్ష బాధ్యతలు వదిలేసి విదేశాలకు వెళ్లి బీచ్‌లలో తిరిగేటప్పుడు ఈ విషయం కలగన్నారా? అని నిలదీశారు. సోమవారం బీజేపీ మీడియా సెంటర్‌లో కిషన్‌రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని ఎవరైనా అంటే లాగి చెప్పుతో కొట్టాలని సూచించారు. కేసీఆర్ కాంగ్రెసలోనే పెరిగారని.. వారి ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారని దీనిపై చర్చకు ఢిల్లీలో మీ ఇంటికి రమ్మంటారా? తెలంగాణలో అమరుల స్తూపం వద్దకు వస్తారా? అని సవాల్ చేశారు. కేసీఆర్‌ను గెలిపించేందుకే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కామారెడ్డి బరిలోకి దిగారని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాహుల్, కేసీఆర్ శీర్షాసనం వేసినా ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేయలేరని.. కేసీఆర్ బరితెగించి ముస్లింల కోసం ఐటీ పార్కు కడతామని ప్రకటించారని, ఐటీ పార్కుల్లో కూడా మతం ఉంటదా? అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ బీసీ సీఎంను ఎన్నికలప్పుడే ఎందుకు ప్రకటించారన్న కాంగ్రెస్ ప్రశ్నకు స్పందిస్తూ.. 6 గ్యారంటీలను మరి ఎలా ప్రకటించారని ప్రశ్నించారు. ఓడిపోతాననే తాను పోటీచేయడం లేదంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను కిషన్‌రెడ్డి తిప్పికొట్టారు. సిరిసిల్లలో కేటీఆర్, గజ్వేల్, కామారెడ్డిలో కేసీఆర్ గెలుస్తారో లేదో చూసుకోండి అని వ్యాఖ్యానించారు. మెడికల్ కాలేజీలకు అనుమతి కోరుతూ వంద లేఖలు రాసినట్లు కేసీఆర్ చెప్పిన మాటలు పచ్చి అబద్ధమని కిషన్‌రెడ్డి అన్నారు. 50 లేఖలైనా బయటపెడితే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాల్ చేశారు. కాగా, బీఆర్ఎస-కాంగ్రెస్ చీకటి ఒప్పందాలు బయటపడ్డాయని రాహుల్‌కు రాసిన లేఖలో కిషన్‌రెడ్డి ఆరోపించారు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎసలో చేరినా చర్యలు తీసుకోలేదని.. కుటుంబ, అవినీతి పార్టీలైన మీకు తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పనున్నారని పేర్కొన్నారు.

ప్రజలు నిర్భయంగా,స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజల రక్షణ కోసం తాము ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉన్నామని రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీబాబు అన్నారు.

## తూప్రాన్ మండలంలో ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నికల ప్రచారం

**యదార్థవాది, మెదక్, 27 నవంబర్:** మెదక్ జిల్లా తూప్రాన్ మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆదివారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ చిన్న సన్న కారు రైతులను కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతులకు కిసాన్ సమ్మాన్ నిధులను మంజూరు చేస్తుందని తెలిపారు. రైతుల సంక్షేమ కొరకే బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధినేతలు తూప్రాన్ మండల బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతు బంధు ఆపడం దురదృష్టకరం

**యదార్థవాది, సూర్యాపేట, 27 నవంబర్:** రైతుబంధు ఆపాలంటూ ఎన్నికల కమిషన్ ఆదేశాలపై.. సూర్యాపేట బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి జగదీశ్ రెడ్డి స్పందించారు. రైతుబంధు విషయంలో ఎన్నికల కమిషన్ ఆదేశాలు దురదృష్టకరం అని అన్నారు. ఆనాడు కుట్రపూరితంగా కాంగ్రెస్ ఆపితే.. నేడు ఎన్నికల కమిషన్ రూపంలో ఆటంకం చేస్తున్నారని మండిపడ్డారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ఆపగలిగేది ఈ నాలుగు రోజులు మాత్రమేనని ఆయన చెప్పుకొచ్చారు. రైతులకు ఎలాంటి బెంగ అవసరంలేదు, తాత్కాలిక ఆటంకాలతో అధైర్యపడొద్దు.. ఎన్నికల తరువాత యధావిధిగా రైతు బంధు చేరుతుంది రైతులకు భరోసా ఇచ్చారు. మళ్ళీ కేసిఆరే హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని.. కేసీఆర్ కంఠంలో ప్రాణం ఉండగా ఏ ఒక్క సంక్షేమ పథకం ఆపేవాడు ఎవడు లేదు అని జగదీశ్ రెడ్డి అన్నారు. ప్రజలు ఎలాంటి అనుమానాలు పెట్టుకోవొద్దు ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా సూర్యాపేట టిఆర్ఎస్ అభ్యర్థి మంత్రి జగదీశ్ రెడ్డి సూచించారు.

## డిసెంబర్ 4 నుంచి సమావేశాలు!?

**యదార్థవాది, న్యూఢిల్లీ, 27 నవంబరు :** పార్లమెంట్ శీతాకాల సమావేశాల ప్రారంభ తేదీలపై స్తబ్ధత వీడింది. 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు డిసెంబర్ 3న వెలువడనున్న మరసటి రోజు డిసెంబర్ 4 నుంచి సమావేశాలు మొదలుకానున్నాయని సమాచారం. డిసెంబర్ 22 వరకు కొనసాగనున్నాయని తెలుస్తోంది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి డిసెంబర్ 2న అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నారని జాతీయ మీడియా రిపోర్టులు పేర్కొంటున్నాయి.ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులు సభ ముందుకు వచ్చే అవకాశం ఉంది. నిజానికి పార్లమెంట్ సెషన్ ప్రారంభానికి ఒక రోజు డిసెంబర్ 3నే అఖిలపక్ష సమావేశం జరగాల్సి ఉన్నప్పటికీ అదే రోజున 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఉండడంతో డిసెంబర్ 2న సమావేశమవనున్నారు.కీలక బిల్లుల ఆమోదింపజేసుకోవాలని చూస్తున్న ఎన్డీఏ సర్కార్‌పై 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ప్రభావం చూపించవచ్చనే రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.హోమ్‌పై స్టాండింగ్ కమిటీ ఇప్పటికే మూడు నివేదికలను ఆమోదించినందున, ఐపీసీ,సీఆర్‌పీసీ ఎవిడెన్స్ యాక్ట్‌ల స్థానంలో మూడు కీలక బిల్లులను ఈ సెషన్ లో ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది.

ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన మరో కీలక బిల్లు పార్లమెంటులో పెండింగ్‌లో ఉంది. వర్షాకాల సమావేశాల్లో ప్రభుత్వం, ప్రతిపక్షం మధ్య మాటల యుద్ధం కారణంగా పార్లమెంటు ప్రత్యేక సెషన్‌లో ఈ బిల్లుకి ఆమోదం లభించలేదు. ఈ బిల్లు కేబినెట్ హోదాతో సమానంగా అఇఅ, ఇఅల హోదాను మార్చాలని సూచిస్తోంది.

## సుడిగాలి పర్యటనల్లో ఇంద్రకరణ్

**యదార్థవాది, నిర్మల్, 27 నవంబరు :** నిర్మల్ బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ప్రచారాల్లో దూసుకుపోతున్నారు.. నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేస్తూ ప్రతి ఊరు, తండా, పట్టణంలోనీ కాలనీల్లో కలియ తిరుగుతూ తాను చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు.. మరోసారి తనని గెలిపిస్తే ముఖ్యమంత్రి అండతో నిర్మల్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని భరోసా కల్పిస్తున్నారు.. నిర్మల్ జిల్లా ఏర్పాటుతోపాటు, మెడికల్ కాలేజీ మంజూరు విషయంలో తాను చేసిన కృషిని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు... మంత్రి ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.

## ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

**యదార్థవాది, హైదరాబాద్, 27 నవంబరు :** రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ అవినీతి పాలన పట్ల విసిగిపోయారని... రానున్న ఎన్నికల్లో మార్పు కోరుకుంటున్నారని ముషీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ అన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం , కావాడిగుడా డివిజన్ లో ఇంటింటికి తిరుగుతూ... కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు . ఈ సందర్భంగా అంజన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.... బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలలో ఏఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కటేనని... వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి , ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అంజన్ హామీనిచ్చారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత హుస్నాబాద్ కు మెడికల్ కళాశాల నియోజకవర్గంలో పలు ప్రాంతాలను పర్యటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని అర్హులైన లబ్ధిదారులందరికీ ఇండ్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి కాలువల నిర్మాణాలు ద్వార రైతులకు సాగునీరు అందిస్తామన్నారు.2014లో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని 2009లో నన్ను ఈ ప్రాంతం నుండి ఇక్కడ ప్రజలు అత్యధిక మెజార్టీ ఇచ్చి ఎంపీగా గెలిపించారని వారికోసం చిత్తశుద్ధితో పనిచేసి కేంద్రీయ విశ్వవిద్యాలయం పాస్పోర్ట్ ఆఫీస్ లాంటి ఆఫీసులను తీసుకువచ్చాని తెలంగాణ సాధన కోసం పార్లమెంటులో కొట్లాడి నావంతు కృషి చేసి తెలంగాణ సాధించుకున్నామన్నారు. రాష్ట్రంతో పాటు హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఈ మార్పు పెనుమార్పుగా మారి కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పజెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గం లోన ప్రతి పల్లె పర్యటించానని కాంగ్రెస్ పార్టీ




అధికారంలోకి రాగానే హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా స్థానిక మేనిఫెస్టోను విడుదల చేశానని తోటపల్లి రిజర్వాయర్ వరద నీటి కాలువ ద్వారా చిగురు మామిడి సైదాపూర్ మండలాల రైతులకు అలాగే దేవాదుల ప్రాజెక్టు నుండి భీమిదేవరపల్లి ఎల్కతుర్తి మండలాల రైతాంగానికి సాగునీరు అందించేలా కృషి చేస్తానని తెలిపారు.సమావేశం లో మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ ఏఐసీసీ సెక్రటరీ క్రిస్టఫర్ తిలక్ అసెంబ్లీ పరిశీలకులు గోపీనాథ్ పీసీసీ సభ్యులు కేడం లింగమూర్తి చిత్తారి రవి నిర్మల నరసింహారెడ్డి సింగల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య కర్ర రవీందర్ రెడ్డి కల్లపల్లి కావ్య వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



గా రామ గుం డం పోలీస్ కమీష నరేట్ పరిధిలో 144 సెక్షన్ అమలు చేస్తున్నామని పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ప త్రికా ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నేపథ్యంలో ఈనెల 30న ఎన్నికలు ఉన్నందున పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వ హించేందుకు తేదీ నవంబర్ 28వ సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 1వ తేదీ ఉదయం 7 గంటల వరకు 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. కమీషనరరేట్ పరిధిలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువమంది గుంపులు గుంపులుగా తిరగొద్దని రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు అభ్యర్థుల గుర్తులు ప్లకార్డులు ధరించొద్దని అన్నారు. మైకులు లౌడ్ స్పీకర్లు వాడరాదని రాజకీయ పార్టీలకు సంబందించిన పాటలు ఉపన్యాసాలు ఇవ్వకూడదని విజయోత్సవ ర్యాలీలు సభలు సమావేశాలు ధర్నాలు రాస్తారోకోలు ఊరేగింపులు టపాకాయలు కాల్చడం లాంటి కార్యక్రమాలను నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తులపై, ఎన్నికల సంఘం నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

### భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్

**యదార్థవాది, జగిత్యాల, 27 నవంబరు :** అంబేద్కర్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. మండల కేంద్రంలోని

లక్ష్మీపూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిరావు శాల కళాశాల యందు ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని భారత నాస్తిక సమాజం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్ సిల్వర్ మెడల్స్ బహుమతులను నరేష్ అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ ప్రపంచంలోనే భారత రాజ్యాంగం గొప్పదని మనకు హక్కులను విధులను ఆదేశిక సూత్రాలను ప్రసాదించిందని. ప్రతి ఒక్కరూ రాజ్యాంగమును అధ్యయనం చేయాలని. రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని. భారతదేశ ప్రజాస్వామ్య దేశమని గొప్ప దేశమన్నారు. ఉన్నత చదువులతో విద్యార్థులు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.



దురదృష్ట వశాత్తూ చాలా మందికి గణతంత్ర దినోత్సవమే తప్ప భారత రాజ్యాంగ దినోత్సవం గురించి తెలియదని,2015 నవంబర్ 19 వ తేదీన వెలువడిన గెజిట్ నోటిఫికేషన్ ద్వారా భారత ప్రభుత్వం నవంబర్ 26 వ తేదీన రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించింది.రాజ్యాంగ రచన కోసం పడిన శ్రమను విస్మరిస్తున్నమని,రాజ్యాంగ స్ఫూర్తికి తిలోదకాలిస్తున్నమని, ఇది అత్యంత భాదకరమని,రాజ్యాంగ పరిరక్షణ కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చందు, మహేందర్, అజయ్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు బంధుకు ఈసీ బ్రేక్

**యదార్థవాది, హైదరాబాద్, 27 నవంబరు :** తెలంగాణ ఎన్నికల ముందు కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల క్రితం 'రైతుబంధు' నిధుల విడుదలకు ఇచ్చిన అనుమతిని తాజాగా ఉపసంహరించుకుంది. ఈ నెల 28లోపు రైతుబంధు పంపిణీ చేసేందుకు ఇటీవల తెలంగాణ ప్రభుత్వానికి అనుమతి ఇచ్చింది. ఈ క్రమంలో రైతుబంధు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. 28న 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో సుమారు రూ.7 వేల కోట్లు విడుదల చేసేందుకు చర్యలు చేపట్టింది. అయితే, ఎన్నికల కోడ్ నేపథ్యంలో నిబంధనలు ఉల్లంఘించారంటూ తాజాగా ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నట్లు ఈసీ వెల్లడించింది. తాజా నిర్ణయంతో నగదు పంపిణీ నిలిచిపోయింది.తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి హరీష్ రావు తన ప్రసంగంలో రైతుబంధు నిధుల విడుదలకు సంబంధించి ప్రస్తావించారు. 'మీరు సోమవారం టీ తాగే సమయానికి టింగ్ టింగ్ టింగ్ అంటూ రైతుల ఫోన్లకు నిధులు జమ అయినట్లు మెసేజ్ లు వస్తాయి.' అని అన్నారు. కాగా, సోమవారం గురునానక్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు ఉంది. కానీ, హరీష్ రావు సోమవారమే డబ్బులు పడతాయని ప్రకటించారు. అటు నవంబర్ 30న పోలింగ్ కాగా, ఇప్పుడు రైతుబంధుకు అనుమతులు ఏంటి.? అనే ఫిర్యాదులు ఈసీకి వెళ్లాయని తెలుస్తోంది. వీటిని పరిశీలించిన ఎన్నికల సంఘం హరీష్ రావు వ్యాఖ్యలను, పత్రికల్లో వచ్చిన కథనాలను పరిశీలించి నిబంధనలు ఉల్లంఘించారని నిధుల విడుదలకు ఇచ్చిన అనుమతిని వెనక్కు తీసుకుంటున్నట్లు ప్రకటించింది.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 'రైతుబంధు' నిధుల విడుదలకు ఈసీ రెండు రోజుల క్రితం అనుమతిచ్చిన సమయంలో, ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో నిధుల విడుదల అంశాన్ని ప్రచారంలో ఎక్కడా ప్రస్తావించవద్దనే షరతు విధించింది. ఈ పథకం పేరును ప్రస్తావిస్తూ, ఎన్నికల్లో లబ్ధి పొందే వ్యాఖ్యలు చెయ్యొద్దని పేర్కొంది. 2018 అక్టోబరు 5న కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా చెల్లింపులను పూర్తి చేయాలని నిర్దేశించింది. అయితే, హరీష్ రావు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆ నిబంధన ఉల్లంఘించారని ప్రస్తావిస్తూ అనుమతి వెనక్కు తీసుకుంటూ ఆదేశాలిచ్చింది .రైతుబంధు కింద ప్రభుత్వం ఏటా పెట్టుబడి సాయంగా ఒక్కో సీజన్‌కు ఎకరానికి రూ.5 వేల చొప్పున 2 సీజన్లకు మొత్తం రూ.10 వేలను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తోంది. వానాకాలంతో పాటు యాసంగి సీజన్ ఆరంభానికి ముందే నిధులు విడుదల చేయడం ఆనవాయితీ. అయితే, ఈసారి శాసనసభ ఎన్నికల దృష్ట్యా కోడ్ అమల్లోకి రావడంతో ప్రభుత్వం నుంచి యాసంగి సీజన్‌కు నిధుల జమ జరగలేదు. ఇది కొనసాగుతోన్న పథకమని, దీనికి కోడ్ వర్తించదని, నిధుల విడుదలకు అనుమతించాలని ప్రభుత్వం గత నెలలో ఈసీని కోరుతూ లేఖ రాసింది. దీన్ని పరిశీలించిన ఈసీ నిధుల జమకు అనుమతించింది. అయితే, తాజాగా అనుమతి నిరాకరించడంతో రైతుబంధు పంపిణీ నిలిచిపోయింది.

## సకల జనుల సంక్షేమం

- సబ్బండ జాతుల సాధికారికత సాధించిన కేసీఆర్
- స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్

**యదార్థవాది, మక్తల్, 27 నవంబరు :** సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సకల జనులకు సబ్బండ జాతులకు దశాబ్ది కాలం నుండి సంక్షేమ ఫలాలు అందించి వారిని అభివృద్ధి వైపు నడిపించిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికి దక్కుతుందని రాష్ట్ర స్పోర్ట్స్ పార్టీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు. మక్తల్ నియోజకవర్గం ఊట్కూర్ మండలంలోని పెద్ద జట్రం, పులిమామిడి,పాత పల్లి,బిజ్వార్, ఔసులోనిపల్లి, చిన్న పోర్ల, తిమ్మారెడ్డి పల్లి తండా, నిడుగుర్తి తండా,..వివిధ గ్రామాల రైతులతో సమావేశం అయినరాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ మక్తల్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ ఈ సమావేశంలో డాక్టర్ ఆంజనేయ గౌడ్ మాట్లాడుతూ,భీమాలాంటి పెండింగ్ ప్రాజెక్ట్ ల పనులను పూర్తి చేయడంతో పాటు, నూతన ఎత్తి పోతల పథకాలు, రిజర్వాయర్లు నిర్మించి, పాలమూరు రంగారెడ్డి పనులు కూడ 95%పూర్తి చేసి,మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగుచేసి ఉమ్మడి జిల్లాలో 15లక్షల ఎకరాలకు సాగునీరు అందించారు. ఒక్క మక్తల్ నియోజకవర్గ పరిధిలోనే 2లక్షల ఎకరాలకు పైగా పంట పొలాలకు సాగునీరు అందించిన ఘనత కెసిఆర్ గారిదని ఆయన తెలిపారు.73లక్షల మంది రైతులకు పెట్టుబడి సాయం కోసం 85వేల కోట్లు అందించిన ఘనత కెసిఆర్ గారిదని ఈ పథకాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాలు అనుసరించే విధంగా ఆలోచనలు చేస్తున్నాయని అన్నారు. ముదిరాజు కులస్తులు బాగుండాలని 500కోట్లతో చేపపిల్లలను



అందించి..35వేల కోట్ల సంపద సృష్టించిన ఘనత కెసిఆర్ గారిదని దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇటువంటి విధానాలు అనుసరించే ప్రభుత్వాలు లేకపోవడం గమనించదగ్గ విషయం అన్నారు.11వేలు కోట్లు ఖర్చు పెట్టి గొల్ల, కురుమలను గొర్రెలు అందించి 45వేల కోట్ల సంపద సృష్టించిన ఘనత కెసిఆర్ గారిదని ఆయన ప్రశంసించారు.దేశంలోనే ఆసరా ద్వారా అత్యధిక పెన్షన్ ఇచ్చి వృద్ధులకు, దివ్యాంగులకు అండగా నిలిచిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన అన్నారు.జరిగిన అభివృద్ధి నీ, నూతన మ్యాని ఫెస్టో నీ.. ఉధృతంగా ముందుకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు.సకలజనులకు సంక్షేమం అందించి అండగా నిలిచిన ఘనత కెసిఆర్ గారిదని అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆంజనేయ గౌడ్ ఎన్నికల ప్రచార సరళిపై,గ్రామ సమస్యలపై సమీక్షించారుకెసిఆర్ గారు చేసిన సంక్షేమాన్ని గడప గడపకి వివరించాలని, బిఆర్ఎస్ పార్టీ, చిట్టెం రామ్మోహన్ రెడ్డి గెలుపే లక్ష్యం గా పనిచేయాలని డాక్టర్ ఆంజనేయ గౌడ్ సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు ఆయా గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సంగారెడ్డికి మెట్రో రైలు వస్తే..

(మొదటి పేజీ తరువాయి భాగం)

బ్రహ్మాండంగా వస్తాయి. ఒకప్పుడు హైదరాబాద్‌లో ఉండి ఇక్కడకు వచ్చిపోయేది ఉద్యోగులు. ఇప్పుడు సంగారెడ్డిలో ఉండి హైదరాబాద్‌కు పోయి వస్తున్నరు. ఆ మార్పు వచ్చింది. సంగారెడ్డి బాగా పెరిగింది కాబట్టి ఆ మార్పు వచ్చింది. నేను పాత మెదక్ జిల్లా మీ బిడ్డను. ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకే అని పెద్దలు చెప్పారు. జన్మభూమి మీద ఎవరికైనా సరే, ఎక్కడున్న ప్రేమ ఉంటది. అందుకే సంగారెడ్డితో నాకు అనుబంధం ఉంది. ఈసారి దయచేసి మళ్ల నేను అలిగేటట్టు చేయకండి ప్రభాకర్‌ను గెలిపించండి లాభం జరుగుతది అని కేసీఆర్ చెప్పారు.

## బీఆర్ఎస్, బీజేపీవి పెద్దల ప్రభుత్వాలు

(మొదటి పేజీ తరువాయి భాగం)

ధరలు ఆకాశాన్ని అంటాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో ప్రజల ఆర్థిక పరిస్థితి దిగజారిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వాలు సామాన్య ప్రజల సమస్యలను తీర్చవని.. కాంగ్రెసతోనే అది సాధ్యమని చెప్పారు. సోమవారం ఉమ్మడి పాలమూరు జిల్లాలోని కొడంగల్ నియోజకవర్గం కోస్గి, గద్వాల, యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరిలో పార్టీ అభ్యర్థులు, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సరిత, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి మద్దతుగా నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభల్లో ప్రియాంక మాట్లాడారు.

కేసీఆర్ ప్రజలను కలవరని, పేదల సంక్షేమం కాకుండా కుటుంబంలో అందరికీ పదవులు వచ్చాయా? లేదా? అని చూసుకుంటారని ఆరోపించారు. బీఆర్ఎస్ సర్కారుకు ప్రజా సమస్యలపై అవగాహన లేదని.. ఆశలు, ఆశయాలు నెరవేర్చే సమయం లేదని విమర్శించారు. బీఆర్ఎసది దొరల తెలంగాణ అయితే కాంగ్రెసది ప్రజల తెలంగాణ అని, ఏ ప్రభుత్వం కావాలని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు చాలా చైతన్యవంతులని, ఎన్నికల్లో ఆలోచించి నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు. మార్పు రావాలి... కాంగ్రెస్ రావాలి అంటూ భువనగిరి సభలో తెలుగులో నినదించారు.

### అమరుల కుటుంబాల బాధ తెలుసు

అమరవీరుల కుటుంబాల బాధలు తనకు తెలుసని, దేశం కోసం నాయనమ్మ ఇందిర, తండ్రి రాజీవ్‌గాంధీ రక్తాన్ని ధారబోశారని ప్రియాంక అన్నారు. సోనియా ఎప్పుడూ తెలంగాణ ప్రజల గురించే ఆలోచిస్తారని తెలిపారు.

### పేదలు నిరుపేదలు.. బీఆర్ఎస్ నేతలు ధనవంతులు

హామీలను నెరవేర్చకుండా తెలంగాణలోని బడా నేతలు విలాసవంతమైన ఫాంహౌసలలో జీవిస్తున్నారని ప్రియాంక విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ పేదల ఆర్థిక పరిస్థితి ఘోరంగా మారితే.. బీఆర్ఎస్ నేతలు మరింత ధనవంతులయ్యారని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం ఒక్కటేనని కాంగ్రెసను అధికారంలోకి రాకుండా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాయని విమర్శించారు. రేవంత్‌రెడ్డి తనను కలిసినప్పుడు పదవి కావాలనో, సీటు కావాలనో అడగలేదని, ప్రజలు కష్టాల్లో ఉన్నారని, మార్పు తెచ్చే అవకాశం ఇవ్వాలని కోరారని ప్రియాంక వెల్లడించారు. విద్యార్థి దశ నుంచి చేసిన పోరాటాలను వివరించారని తెలిపారు.

### ఇందుకేనా తెలంగాణ కోసం పోరాడింది?

ఉద్యోగాలు వస్తాయని యువత, పిల్లల భవిష్యత్ బాగుంటుందని సబ్బండ వర్ణాలు ఉద్యమించాయని.. ఈ భూమిలో వారి రక్తం చిందిందని, వారి ఆకాంక్షలు పట్టించుకోకుండా కేసీఆర్ మోసం చేశారని ప్రియాంక అన్నారు. ప్రజలకు ఏం కావాలో తెలియని ప్రభుత్వం వల్ల అందరూ కష్టాలు పడ్డారని, నోటిఫికేషన్లు వేసినా ఉద్యోగాలు ఇవ్వరని, కష్టపడి చదివి రాసినా పేపర్లు లీకు చేస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగులకు ఉపాధి లేదని.. ఇందుకేనా ప్రాణాలు అర్పించింది? అని ప్రశ్నించారు. రైతులకు మద్దతు ధర లేదు కానీ, ల్యాండ్, సీడ్, శాండ్, మైనింగ్ మాఫియా మాత్రం పెరిగిందన్నారు. వీటికితోడుగా.. బీఆర్ఎస్ మళ్లీ గెలిస్తే ధరణి ద్వారా భూములు లాక్కుంటారని, దళితులు, ఆదివాసీలకు హక్కులుండవని హెచ్చరించారు.

జనంలో డబ్బులు పంచుతూ మల్లారెడ్డి కళాశాల సిబ్బంది దొరికిపోయారు. స్థానికులు డబ్బు ఎక్కడివి అని ప్రశ్నించారు. తరువాత రెడ్ హ్యాండెడ్ గా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పట్టుకున్నారు. చెంగిచెర్ల చౌరస్తా లో మరోచోట కార్ ను కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. కార్ లో



డబ్బులున్నాయని, అవి ఓటర్లకు పంచడం కోసమే తీసుకెళ్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. కార్ లో ఉన్న వ్యక్తిపై దాడి చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. పట్టుకున్న డబ్బులు మంత్రి మల్లారెడ్డి కి చెందిన డబ్బులు గా సమాచారం.

## ప్రజాభిమానంతో పైళ్ళ పక్కా విజయం



**యదార్థవాది, భువనగిరి, 27 నవంబరు :** ప్రజాభిమానంతో పైన శేఖర్ రెడ్డి తిరిగి హ్యాట్రిక్ విజయం సాధించాడం ఖాయమని వడాయి గూడెం సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ అన్నారు. గ్రామంలో బీ ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బారి భారీ ర్యాలీతో ఊరేగింపు నిర్వహిస్తూ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మనీష్ గౌడ్ మాట్లాడుతూ, నిరంతరం ప్రజలతో సంబంధాలు కలిగిన వారిని ప్రజలు తిరిగి ఎన్నుకుంటారని నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అద్భుతస్థాయిలో అభివృద్ధి సంక్షేమాన్ని కొనసాగించిన పైల శేఖర్ రెడ్డి కి భారీ మెజార్టీతో ప్రజలు పట్టం కట్టబెడుతున్నారని ఆయన అన్నారు. సీనియర్ బీ ఆర్ఎస్ నాయకులు జర్నలిస్టుల సంఘం నేత గుండు ముత్తయ్య గౌడ్ మాట్లాడుతూ, ఎన్నో ఏండ్లుగా అభివృద్ధికి నోచుకోని తమ గ్రామం పైల శేఖర్ రెడ్డి సహకారంతోనే గత నాలుగేళ్లలో విస్తృతమైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టమని ఆయనను తిరిగి గెలిపించుకోవడానికి తమ గ్రామం నుండి స్వచ్ఛందంగా ప్రజలు ముందుకొస్తున్నారని తెలిపారు.

## ఓట్ల లెక్కింపు కేంద్రాల పనులను వేగవంతం చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**



**యదార్థవాది, జగిత్యాల, 27 నవంబరు :** ఓట్ల లెక్కింపు కేంద్రాల పనులను వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. ఆదివారం రోజున నూకపల్లి లోని విఆర్కె కళాశాలలో ఓట్ల లెక్కింపు కేంద్రం లో చేపడుతున్న పనులను రిటర్నింగ్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 28 లోగా పనులను పూర్తిచేయాలని, ఏజెంట్లకు, అధికారులకు ఏర్పాటు చేసిన క్యు లైన్ లు తెలుపుతూ బోర్డ్ లను ఏర్పాటు చేయాలని, ఓట్ల లెక్కింపు కోసం టేబుళ్ళ ను సక్రమంగా అమర్చాలని తెలిపారు. కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి లెక్కింపు కేంద్రాల్లోని గదులను పరిశీలించారు. సి సి కేమరాలను భవనం చుట్టు బిగించాలని తెలిపారు. ఆయా రిటర్నింగ్ అధికారులు పనులను పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, రిటర్నింగ్ అధికారులు దివాకర, నంసింహ మూర్తి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌కి కిషన్ లేఖ

(మొదటి పేజీ తరువాయి భాగం)

ఉద్యమంలో 369 మంది యువకిశోరాలను అత్యంత కిరాతకంగా తుపాకులతో కాల్చిచంపిన పార్టీ కాంగ్రెస్ కాదా? కిషన్ రెడ్డి ప్రశ్నించారు. తర్వాత 2009లోనూ తెలంగాణకు అనుకూలంగా డిసెంబర్ 9న ప్రకటన చేసి, ఆ తర్వాత 23వ తేదీన దీన్ని వెనక్కు తీసుకున్న సమయంలో ఇక్కడ రగిలిన మనసుల గురించి, ఆగిన గుండెల గురించి మీరు ఏనాడైనా ఆలోచించారా అని అన్నారు. అసలు డిసెంబర్ 23 నాటి మీ నిర్ణయంలో ఏదైనా శాస్త్రీయత కనిపించిందా..? లేక మజ్లిస్, సీపీఎం వంటి రాజకీయ మిత్రుల ఒత్తిడికి తలొగ్గారా? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.తెలంగాణ విషయంలో మొదట్నుంచీ బీజేపీ ఓ స్పష్టమైన ఆలోచనతో ఉందని కిషన్ రెడ్డి అన్నారు. కాకినాడలో చేసిన ఒక ఓటు, రెండు రాష్ట్రాల తీర్మానం మొదలుకుని.. పార్లమెంటులో స్వర్గీయ సుష్మాస్వరాజ్ పలుమార్లు పార్లమెంటులో గొంతెత్తడంతో.. తెలంగాణ విషయంలో మీ మొద్దునిద్ర వదిలిందని దుయ్యబట్టారు. నాడు లోక్‌సభ వేదికగా సుష్మాస్వరాజ్ చేసిన చారిత్రక ప్రసంగం ఇంకా ప్రజల కళ్లముందు కదలాడుతోందని తెలిపారు. తెలంగాణకు అండగా ఉండాలన్న సుష్మాస్వరాజ్ నిర్ణయం, పార్లమెంటు లోపల, బయట బీజేపీ చేసిన ఉద్యమం, తెలంగాణలో వందలాది మంది విద్యార్థుల బలిదానానికి తలొగ్గి మీరు 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన బిల్లు'ను ప్రవేశపెట్టారన్నారు. ఇది వాస్తవం కాదని చెప్పే ధైర్యం మీకుందా అని ప్రశ్నించారు.

గెలిపించాలని బిఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్, పిలుపునిచ్చారు. ఆదివారం నాదుబాగ్ అంబర్ పేట డివిజన్ డిడి కాలనీ ఏ, బి, సి లైన్స్ ప్రాంతాల్లో కార్పొరేటర్ శ్రీమతి పద్మా వెంకటరెడ్డి, డివిజన్ అధ్యక్షులు చంద్ర మోహన్ మరియుపార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించిన ఎన్నికల ప్రచార పాదయాత్రలో పెద్ద సంఖ్యలో స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.తనకన్నా ముందు మూడు సార్లు గెలిచిన కిషన్ రెడ్డి గాని అంత ముందుకు గెలిచిన నాయకులు గానీ ఈ నియోజకవర్గ అభివృద్ధి గురించి ఏమాత్రం పట్టించుకోలేదని, పదవులు అనుభవించి నియోజకవర్గ అభివృద్ధి గాలికి వదిలేసారనిఆయన విమర్శించారు. సీఎం కేసీఆర్ మంత్రి



కేటీఆర్ సహకారంతో వందల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు చేసి అభివృద్ధికి అంబర్పేట ను అడ్రస్ గా మార్చాలని ఆయన అన్నారు. టిఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి పథకాలు యధావిధిగా కొనసాగాలంటే అంబర్పేట నుంచి తిరిగి తనను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఆర్.ఎఫ్.సి.ఎల్. బాధితులకు న్యాయం చేస్తా

**రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి రాజ్ ఠాకూర్**

**యదార్థవాది, రామగుండం, 27 నవంబరు :** రామగుండంలో ఆర్.ఎఫ్.సి.ఎల్ తెరిపించింది కాంగ్రెస్ పార్టీ.. అయితే ఉద్యోగాలు అమ్ముకున్నది స్థానిక స్థానిక ఎమ్మెల్యే అని,కొలువుల కోసం డబ్బులు పెట్టి మోసపోయిన బాధితులకు పూర్తి స్థాయిలో డబ్బులు ఇప్పిస్తానని రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి ఎం. ఎస్.రాజ్ ఠాకూర్అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం లక్ష్మీపురం గేట్ లో జరిగిన కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ఎఫ్.సి.ఐ మూత పడితే, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్.ఎఫ్.సి.ఎల్ ను తెరిపించిందాని అన్నారు. మన స్థానిక యువతకు ఉద్యోగాలు వస్తాయాని అనుకుంటే స్థానిక ఎమ్మెల్యే కొంత మండి దళారులను పెట్టుకొని స్థానిక ఎమ్మెల్యే ఉద్యోగాలు అమ్ముకున్నడాని, అప్పులు చేసి, పుస్తెలు అమ్ముకొని, భూములు అమ్ముకొని డబ్బులు పెడుతె ఉద్యోగాలు రాక, వడ్డీలు కట్టలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నరని ఆరోపించారు.. ఆర్.ఎఫ్.సి.ఎల్ లో నష్టపోయిన ఆస్తులను జప్తి చేసి అయిన బాధితులకు పూర్తి స్థాయి డబ్బులు ఇప్పిస్తానని



అన్నారు.ఎల్కలపల్లి నుండి సబ్బితం వరకు 100 ఫిట్ల రోడ్డు వెపిస్తానని, ఈ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మైనారిటీలకు 12శాతం రిజర్వేషన్ ఇస్తామని అన్నారు. యువ వికాసం ద్వారా విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు. ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని, పెళ్లి చేసుకునే మహిళకు తులం బంగారం ఇస్తామని, మహాలక్ష్మి పథకం ద్వారా పేద మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయవచ్చని అన్నారు.

## డబ్బు బలానికి ప్రజా బలానికి మధ్య పోటీ

- సూర్యాపేట నియోజకవర్గం లో ప్రజలదే విజయం
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామిరెడ్డి దామోదర్ రెడ్డి

**యదార్థవాది, సూర్యాపేట, 27 నవంబరు :** సూర్యాపేట నియోజకవర్గంలో జగదీశ్ రెడ్డి డబ్బు బలానికి కాంగ్రెస్ ప్రజా బలానికి మధ్య పోటీ కొనసాగుతుందని ఈ పోటీల్లో సూర్యాపేట ప్రజలది అంతిమ విజయం అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామిరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు.

సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డిసూర్యాపేట పట్టణంలో వివిధ వార్డులలో కార్నర్ మిటింగ్‌ల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 16 వ వార్డు - 31 వ వార్డు - 32 వ వార్డురామన్ స్కూల్, శ్రీరామ్ నగర్ 27 వ వార్డు - 28 వ వార్డు - 29 వ వార్డు: తాళ్ళ గడ్డ, మంగలి ముత్తయ్య డబ్బా కొట్టు 17 వ వార్డు - 19 వ వార్డు - 34 వ వార్డు - 35 వ వార్డుఅంబేడ్కర్ విగ్రహం చౌరస్తా, ఖమ్మం క్రాస్ రోడ్ 20 వ వార్డు 36 వ వార్డు,జమ్మి గడ్డ4 వ వార్డు - 18 వ వార్డ్ సుందరయ్య నగర్,5 వ వార్డు,దురాజ్ పల్లి6 వ వార్డు:దాసాయి గూడెం,జాటోత్ తండఇమాంపేట,3 వ వార్డు -బీబీ గూడెం - కొండల్ రాయన్ గూడెమ్ 13 వ వార్డు,గాంధీ నగర్ - బాషా నాయక్ తండ మరియు 27,28, 29 వార్డులలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ, అభివృద్ధి పేరిట అక్రమాస్తుల సంపాదించిన జగదీశ్ రెడ్డి ఓటమి భయముతో ఎన్ని కోట్లయినా కుమ్మరించి తిరిగి గెలవాలని ప్రయత్నిస్తున్నారని సూర్యాపేట ప్రజల బలం ముందు ఆయన డబ్బు బలం గెలవదని ఆయన జోస్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ సూర్యాపేట జిల్లాను జగదీశ్వర్ రెడ్డి లు సర్వనాశనం చేశారని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కచ్చితంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతుందని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 కు 12 సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని సూర్యాపేట నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ కాంగ్రెస్ సాధించబోతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆయన వెంట పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హామీలు అమలు చేస్తాం

**యదార్థవాది, ఖమ్మం, 27 నవంబరు :** రాజకీయ పార్టీల అగ్రనేతలు ప్రచారంలో జోరు పెంచుతున్నారు. అందులో భాగంగా.. ఖమ్మం జిల్లా ముష్టికుంట్లలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్లపాటు తెలంగాణ పేదలకు కేసీఆర్ చేసిందేమీ లేదని ఆరోపించారు.

ఏం చేయలేని కేసీఆర్ ఎక్కడుంటే ఏం లాభమని ప్రశ్నించారు?. రాష్ట్రంలో పేదలకు ఇచ్చిన ఇళ్లన్నీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లే అని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు జానెడు జాగా కూడా ఇవ్వలేదని విమర్శించారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు.. గ్యారెంటీలు కచ్చితంగా అమలు చేస్తామని భట్టి విక్రమార్క తెలిపారు.

ఉచిత కరెంట్ ఇచ్చిందే కాంగ్రెస్.. కరెంట్ కాంగ్రెస్ పేటెంట్ అని అన్నారు. కరెంటును పట్టుకుంటే ఏమవుతుందో.. కాంగ్రెస్ పార్టీతో పెట్టుకున్నా అదే అవుతుంది.. కేసీఆర్ మాడిపోతావ్ అని మండిపడ్డారు. మేం ఇచ్చిన హామీలను బరాబర్ అమలు చేసి చూపిస్తామని తెలిపారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే బీజేపీకి ఓటేసినట్టేనని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే.. బీఆర్ఎస్ పార్టీ ఢిల్లీలో బీజేపీకి ఓటేస్తోందని భట్టి విక్రమార్క విమర్శించారు.

## ప్రభుత్వం అనేది శరీరం అయితే భారత రాజ్యాంగం ఆత్మ లాంటిది

- ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రా రావు
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ, జాతీయ చట్ట దినోత్సవం

**యదార్థవాది, జయశంకర్ భూపాలపల్లి, 27 నవంబరు :** స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం అనే విలువల మీద భారత రాజ్యాంగం ఏర్పాటు జరిగిందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రా రావు అన్నారు. ఒక ఆత్మలాగా వుండి భారత ప్రభుత్వాన్నినడిపించేది రాజ్యాంగమే అని జడ్జి కొనియాడారు. భారత రాజ్యాంగ, జాతీయ చట్ట దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భూపాలపల్లి పట్టణంలోని గిరిజన బాలికల గురుకుల ఆశ్రమ పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో జడ్జి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంచిగా చదువుకోవడం ద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని జడ్జి గారు విద్యార్థులకు సూచించారు. మహనీయులు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబెద్కర్ గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని




ముందుకు సాగాలని జడ్జి గారు అన్నారు. 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లీలు చేయడం చట్టరీత్య నేరం అని జడ్జి తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు మరియు విధులను గురించి అందరూ అవగాహన పెంచుకొని వాటిని అనుసరిస్తూ జీవించాలని జడ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏదులాపురం శ్రీనివాస్ , పోక్సో కోర్ట్ పి. పి. శ్రీ విష్ణువర్ధన్ రావు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ రేగుల రాకేష్, న్యాయవాది ఆరెల్లి వెంకట్ గౌడ్ , అధ్యాపకులు పాలకుర్తి రవీందర్ , విద్యార్థినులు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

మ సమయంలో మహా ద్వారం గుండా ఆయన ఆలయంలోకి ప్రవేశించారు. ఈ సందర్భంగా ప్రధానికి టీటీడీ ఛైర్మ న్, ఈవో, అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలోకి ప్రవేశించిన




ప్రధాని ధ్వజ స్తంభానికి మొక్కారు. అనంతరం మూలవిరాట్టును దర్శిం చుకున్నారు. ఆ తర్వాత హుండీలో కానుకలను సమర్పించారు. అనంతరం రంగనాయ కుల మండపంలో అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం పలికి, శేషవస్త్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈఓ ధర్మారెడ్డి స్వామి వారి చిత్ర పటం, డైరీ, క్యాలండర్ లను ప్రధానికి అందించారు. మోదీ ఆలయం లోనే దాదాపు 50 నిమిషాలు గడిపా రు. అనంతరం రచన గెస్ట్ హౌస్ కు చేరుకున్నారు. అక్కడ కాసేపు విశ్రాంతి తీసుకున్న తర్వాత హైదరాబాద్ కు పయనమవుతారు. ప్రధాని రాక సంద ర్భంగా తిరుమలలో ఆంక్షలు విధిం చారు. ప్రధాని వెళ్లే మార్గాలలో దుకాణాలను మూయించారు.

## మెదక్‌లో కాంగ్రెస్ జెండా ఖాయం



**యదార్థవాది, మెదక్ 27 నవంబర్:** తెలంగాణ రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ హవా జోరుగా సాగుతుందని మెదక్ లో మా అభ్యర్థి మైనంపల్లి రోహిత్ రావు భారీ మెజారిటీతో గెలుపు ఖాయమని కర్ణాటక ఎమ్మెల్సీ మెదక్ పార్లమెంట్ అబ్జర్వర్ పరిశీలకులు యూపీ వెంకటేష్ అన్నారు. ఈసందర్భంగా మెదక్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్టంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వంమే అని ఇటీవల సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వడం పట్ల మెదక్ జిల్లాలో ఉన్న ఫ్యాక్టరీలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఫ్యాక్టరీల నుండి వేల కోట్ల రూపాయల దోచుకుంటున్నారని,మెదక్ నియోజకవర్గం అభివృద్ధిలో శూన్యమని మెదక్ లో మార్పు కావాలని కాంగ్రెస్ రావాలని అవినీతి రాజ్యం పోవాలని ప్రజలు విశ్వాసంతో చెబుతున్నారని ఆయన అన్నారు. తెలంగాణలో మళ్లీ ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలు కోరుతున్నారని కాంగ్రెస్ 75 సీట్లతో అధికారంలోకి రాబోతుందని జీమ వ్యక్తం చేశారు. ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఆరు పథకాలు గ్యారెంటీ ఆరు గ్యారెంటీ పథకాలు ఇస్తామని వెల్లడించారు. డిసెంబర్ 3న వచ్చే ఫలితాలలో మా అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలిచి రాజపత్రం అందుకుంటారని టిఆర్ఎస్ అభ్యర్థి ఏం పద్మ దేవేందర్ రెడ్డి రాజకీయ సన్యాసం తీసుకుంటారని ఉద్యోగుల ఓటు వేయకుండా కావాలని ప్రభుత్వ ఉద్యోగుల ఓట్లను అడ్డుకుంటుందని బ్యాలెట్ పోస్టుల కోసం ఓట్లు వేయడానికి వస్తే బ్యాలెట్ పోస్టులను పంపిణీ చేయలేదని బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఉద్యోగస్తులను వాడుకుంటుందని వారు ఎద్దేవా చేశారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండన్ సురేందర్ గౌడ్ జీవన్ రావు శ్రీనివాస్ గూడూరు ఆంజనేయులు గౌడ్ అవారి శేఖర్ రాజలింగం అనిల్ కుమార్ బొజ్జ పవన్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## శాసన సభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి



**యదార్థవాది, జగిత్యాల, 27 నవంబర్:** శాసన సభ ఎన్నికలను పారదర్శకంగా, ఎన్నికల నియమావళి మేరకు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల ప్రత్యేక సాధారణ పరిశీలకులు అజయ్ నాయక్( రిటైర్డ్), ప్రత్యేక పోలీసు పరిశీలకులు దీపక్ మిశ్రాలు అన్నారు. ఆదివారం రోజున జిల్లాకు చేరుకొని ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎన్నికల అధికారిణి, రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహిం చాలని అన్నారు. అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అంతకు ముందు జిల్లాలోని ఎన్నికలకు సంబంధించిన వివరాలను జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎపిక్ కార్డుల పంపిణీ, కమ్యూనికేషన్ ప్లాన్, మైక్రో పరిశీలకులు, పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్, ఈవిఎం ల రాండమైజేషన్, డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్స్, ఎంసిసి టీమ్, సి విజిల్, ఫిర్యాదులు, జిల్లా గ్రీవెన్స్ సెల్, తదితర అంశాలకు సంబంధించిన వివరాలను పవర్ పాయింట్ ద్వారా వివరించారు. అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన జిల్లా కంట్రోల్ రూం ను వారు సందర్శించారు. ఈ సమావేశంలో ఎన్నికల పరిశీలకులు రాజీవ్ రంజన్ మీనా, హెచ్. బసవ రాజేంద్ర, పోలీస్ పరిశీలకులు వివేకానంద సింగ్, ఎస్పి సన్ ప్రీత్ సింగ్, అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, దివాకర, రిటర్నింగ్ అధికారులు నరసింహ మూర్తి, రాజేశ్వర్ పాల్గొన్నారు.



యదార్థవాది, హైదరాబాద్, 27 నవంబరు : శివనామ స్మరణతో శివాలయాలు మారుమోగుతున్నాయి. కార్తిక పౌర్ణమి కావడంతో ఆలయాలకు భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే ఆలయాల్లో దీపారధన చేస్తున్నారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద భక్తుల రద్దీ కొనసాగుతున్నది. పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో స్వామివారి దర్శనానికి 4 గంటల సమయం పడుతున్నది.కార్తిక మాసం రెండో సోమవారం కావడంతో శ్రీశైలం క్షేత్రానికి భక్తులు పోటెత్తాయి. మధ్యాహ్నం వరకు పౌర్ణమి ఉండటంతో పాతాళగంగలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి గంగాధర మండపం, ఉత్తర శివమాఢ వీధిలో కార్తిక దీపాలు వెలిగిస్తున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా స్వామివారి అలంకార దర్శనానికి అధికారులు అనుమతిస్తున్నారు. దీంతో మల్లికార్జుని దర్శనానికి 4 గంటల సమయం పడుతున్నది.

## బర్రెలక్కకు అనూహ్యంగా మద్దతు

యదార్థవాది, మహబూబ్ నగర్, 27 నవంబరు : కొల్లాపూర్ స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్క శిరీషకు అనూహ్యంగా మద్దతు పెరుగుతుంది. స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసి ఇప్పటికే బర్రెలక్క చాలా ఫేమస్ అయ్యారు. ఎన్నికల ప్రచారంలో ఒంటరి పోరు చేస్తున్న బర్రెలక్కకు స్థానికంగా మద్దతు లభించడంతో ప్రచారంలో దూసుకుపోతున్నారు. బర్రెలక్కకు రోజు రోజుకు ఆదరణ పెరగుతుండటంతో ప్రత్యర్థి వర్గాల తట్టుకోలేక దాడి కూడా జరిగింది. దీంతో బర్రెలక్క తనకు రక్షణ కల్పించాలని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. విచారణ జరిపిన హైకోర్టు శిరీషకు 2+2 సెక్యూరిటీ కల్పించాలని పోలీస్ శాఖకు ఆదేశాలిచ్చింది. దీంతో నిర్విరామంగా నియోజకవర్గంలో ప్రచారం చేస్తూ.. తన మాటలతో ఓటర్లను ఆకర్షిస్తున్నారు. అయితే తనపై దాడి జరిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ బర్రెలక్క కన్నీటి పర్యంతమయ్యారు. దాడి తర్వాత బర్రెలక్కకు నియోజకవర్గం దాటి రాష్ట్రం, దేశం నలుమూల నుంచి మద్దతు పెరుగుతూ వచ్చింది. ఇందులో సామాన్య ప్రజలతో పాటు మేధావులు, సెలబ్రిటీ, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు కూడా ఉన్నారు.సెన్సేషన్‌గా మారిన బర్రెలక్కకు తాజాగా వివాదాస్పద దర్శకులు రాంగోపాల్ వర్మ సైతం అండగా నిలిచారు. తెలంగాణ ఎన్నికల్లో కొల్లాపూర్ స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్కను గెలిపించి భారత రాజ్యాంగానికి వన్నె తేవాలని సీబీఐ మాజీ డైరక్టర్ జేడీ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులను పక్కకు తప్పించి, బర్రెలక్కకు మద్దతుగా నిలుస్తున్నారు. ప్రజాస్వామ్యం లో కుటుంబ పాలన, వ్యక్తి పూజలు రాచరికానికి దారితీస్తాయని తెలిపారు. మనకోసం మనం రాసుకున్న రాజ్యాన్ని పరిరక్షించాలంటే, ఎన్నికల్లో డబ్బున్న వారికి కాదు. ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న సామాన్య యువతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అందుకే తాను కొల్లాపూర్ బర్రెలక్క కోసం ప్రచారం చేశానని తెలిపారు. ఎన్నికలు సమీపించిన దృష్ట్యా ఇప్పటికైనా ప్రధాన పార్టీలు తమ కార్యకర్తలతో బర్రెలక్క విజయానికి కృషి చేయాలని జేడీ పిలుపునిచ్చారు.

## రైతు బంధును నిలిపివేసిన ఈసీ

యదార్థవాది, హైదరాబాద్, 27 నవంబరు : తెలంగాణ ప్రభుత్వానికి ఎలక్షన్ కమిషన్ షాక్ ఇచ్చింది. రైతుబంధు నిధుల విడుదలకు ఇప్పటికే ఇచ్చిన అనుమతిని రద్దు చేసింది. ఎన్నికలు పూర్తయ్యే వరకు నిధులు విడుదల చేయొద్దని తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఎలక్షన్ కోడ్ నిబంధనలను మంత్రి హరీశ్ రావు ఉల్లంఘించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం రైతుబంధు విషయంలో రెండు రోజుల క్రితం ఈసీ సానుకూల నిర్ణయం వెలువరించింది. రైతుబంధు నిధులు విడుదల చేయడానికి అనుమతిచ్చింది. అయితే, అసెంబ్లీ ఎన్నికల కారణంగా రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ అమలులో ఉందని గుర్తుచేస్తూ.. రైతుబంధు నిధుల విడుదల అంశాన్ని ప్రచారంలో ప్రస్తావించ వద్దని షరతు విధించింది. ఈ పథకం పేరును ప్రస్తావిస్తూ ఎన్నికల్లో లబ్ది పొందే వ్యాఖ్యలు చేయొద్దని పేర్కొంది. ఈసీ అనుమతించడంతో ఈ నెల 28 నుంచి రైతుబంధు నిధుల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. అయితే, ఈసీ ఆదేశాల కారణంగా నిధుల విడుదల మరింత ఆలస్యం కానుంది. ఎన్నికల కమిషన్ తాజా ఆదేశాలకు మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలే కారణమని తెలుస్తోంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి హరీశ్ రావు రైతుబంధు నిధుల విడుదల అంశాన్ని ప్రస్తావించారు. మంత్రి మాటలను మీడియా ఆదివారం హైలెట్ చేసింది. దీనిపై ఫిర్యాదులు అందడంతో రైతుబంధు నిధులను ఆపేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది.

## పున: ప్రారంభమైన లోకేశ్ యువగళం

(మొదటి పేజీ తరువాయి భాగం)

వరకూ 6 కేసులు పెట్టినా ఒక్క ఆధారం లేదు. స్కిల్ కేసులోనూ ఒక్క ఆధారం చూపలేకపోయారు. ఆనాడు పవన్ కల్యాణ్ వస్తుంటే ఎలా అడ్డుకున్నారో చూశాం. ఎన్ని కేసులు పెడతారో పెట్టుకోండి. అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లించే బాధ్యత నేను తీసుకుంటా.' అని లోకేశ్ వ్యాఖ్యానించారు. స్కిల్ కేసులో తమ పార్టీ ఖాతాలోకి డబ్బు వచ్చిందని నిరూపించగలరా.? అంటూ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. వైసీపీ నేతలు అన్న క్యాంటీన్లపైనా కేసులు పెడతారని, ఏం చేసినా వెనక్కు తగ్గేది లేదని స్పష్టం చేశారు.దాదాపు రెండున్నర నెలల సుదీర్ఘ విరామం అనంతరం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ 'యువగళం' పాదయాత్ర సోమవారం నుంచి పునఃప్రారంభమైంది. స్కిల్ డెవలప్మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టుతో పాదయాత్రకు తాత్కాలికంగా బ్రేక్ పడగా, దాదాపు 79 రోజుల విరామం అనంతరం ఎక్కడ ఆపేశారో అక్కడి నుంచే లోకేశ్ పాదయాత్ర మొదలుపెట్టారు. ఉదయం 10:19 గంటలకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు (ఖీజీతీనీశ్రీబీ) మండలం పొదలాడ నుంచి 'యువగళం' ప్రారంభించారు. ఈ క్రమంలో టీడీపీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు.

కృష్ణలో 26 తొలగించబడిన సంఘాల పోరాట కమిటి అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ మరియు అతని బృందం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసింది. ఈసందర్భంగా 26 తొలగించబడిన సంఘాల పోరాట కమిటీ అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ మరియు అతని బృందం ఎన్నికల ప్రచారం లో బాగంగా కాంగ్రెస్ పార్టీ అబ్యర్తుల గెలుపు కోసం చేస్తున్న ప్రచారం గురించి రాహుల్ గాంధీ కి వివరించారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ అబ్యర్తుల గెలుపు కోసం ఆళ్ల రామకృష్ణ అతని బృందం చేస్తున్న కృషిని రాహుల్ గాంధీ అభినందించారు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సంగార్బంగా భారతదేశంలో కుల గణన కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించిన మొదటి వ్యక్తిగా ఆళ్ల రామకృష్ణ తనను తాను పరిచయం చేసుకున్నారు.1414/2021 మరియు కుల గణన సమస్యపై ఇటీవలి పరిణామాలను రాహుల్ గాంధీ కి వివరించారు. అలాగే కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో కుల గణన అంశాన్ని



చేర్చినందుకు రాహుల్‌జీని అభినందించారు మరియు హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 26 బీసీ తొలగించిన కులాలను తిరిగి చేర్చాలని అభ్యర్థించారు. జాతీయ సలహా దారుగా ఆళ్ల రామకృష్ణ మరియు జాతీయ అధ్యక్షుడు గౌడ కిరణ్ కుమార్ కూడా రాహుల్‌జీని కలుసుకున్నారు మరియు అఖిల భారత స్థాయిలో విద్యార్థుల సమస్యలపై వివరణాత్మక ప్రాతినిధ్యాన్ని సమర్పించారు.

## తుమ్మలకు ఖమ్మం ప్రజలపై ప్రేమలేదు

యదార్థవాది, ఖమ్మం, 27 నవంబరు : ఖమ్మం నగరం లో 46వ డివిజన్ లో బీఆర్ఎస్ రోడ్ షో లో మంత్రి పువ్వాడ అజయ్ పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు రహదారుల శాఖ మంత్రిగా ఉండి నిధులను సత్తుపల్లి తీసుకుని వెళ్లారు. అంతకాలం మంత్రిగా ఉన్న ఖమ్మం లో ఉన్న మున్నేరు బ్రిడ్జి కట్టడానికి ఆయనకి ఖమ్మం ప్రజలపై ప్రేమ లేదు. ఆయన స్థానికుడు కాదు, ఆయనను గెలిపిస్తే గెలిచిన తర్వాత కనిపించడని అన్నారు. ఖమ్మంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ ఆయన పాలేరు తరలించేందుకు ప్రయత్నం చేశారు. నేను అడ్డుపడి మార్కెట్ తరలకుండా చేశాను, ఆయన మళ్లీ గెలిచిన మార్కెట్ ను తరలిస్తారు. ఖమ్మంలో ఉన్న వ్యవస్థకు అన్ని నిర్వీర్యం చేసేందుకు ఆయన పూనుకున్నారు. 2014 లో ఆయన నా మీద పోటీ చేస్తే ప్రజలు నన్ను గెలిపించారు, మరోసారి ఆయనను ఓడించాలి. రాబోయే ది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమే, నాకు కీలక బాధ్యతలు అప్పగించారు. మొదటి ఈవిఎంలో మొదటి స్థానంలో



ఉన్న కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించండి. ఖమ్మం నగరాన్ని రెట్టింపు అభివృద్ధి చేస్తా, కొంత పని మిగిలి ఉంది దానిని పూర్తి చేసేందుకు మరోసారి అవకాశం ఇవ్వండి. ఈవిఎం మిషన్ లు మూడు ఉన్నాయి, అందులో మొదటి మిషన్లో మొదటి స్థానంపై ఓట్ వేసి గెలిపించండని అన్నారు.

## పేదల అభ్యున్నతికి కృషి చేస్తా

- నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా
- శేరిలింగంపల్లి ఇండిపెండెంట్ అభ్యర్థిగా మేకల వెంకటసుబ్బమ్మ

యదార్థవాది, శేరిలింగంపల్లి, 27 నవంబరు : పేదల అభ్యున్నతికి కృషి చేస్తానని, నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని శేరిలింగంపల్లి ఇండిపెండెంట్ అభ్యర్థిగా మేకల వెంకటసుబ్బమ్మ(మేకల విజయలక్ష్మి) తెలిపారు ఎన్నకల ప్రచారం లో బాగంగా శేరిలింగంపల్లి లో రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేత్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు.. ఈ సందర్బంగా వెంకటసుబ్బమ్మ మాట్లాడుతూ నేను క్రింది స్థాయి నుండి వచ్చానని పేదల సాధక బాధకాలు తెలిసిన దానిగా ప్రజా సేవలో ఉన్న తనను ప్రజలు ఆదరించాడ పట్ల ఆమె అభినందనలు తెలిపారు.నియోజకవర్గ ప్రజలు తనని గుర్తించి ఆశీర్వదించాలని, తన ఆపిల్ గుర్తుకు ఓటు వేసి తనని గెలిపించాలని కోరారు. నాకున్న రాజకీయ అనుభవంతో ఎంతోమంది పేదవాళ్లకు ఎన్నో విధాలుగా పనిచేస్తూ వచ్చాను ప్రతి ఒక్క విలేజ్ నుంచి జిల్లాస్థాయి వరకు అలానే రాష్ట్రస్థాయిలో అన్ని జిల్లాల్లో తిరిగి ఆర్గనైజేషన్ పనిచేయటం జరిగిందని తెలిపారు. అలానే 2016 నుండి లోక్ జనశక్త పార్టీ వారు నన్ను పార్టీలో తీసుకోవడం జరిగింది గత కొన్ని సంవత్సరాలుగా పార్టీకి పనిచేస్తూ వచ్చాను పార్టీ వారు బిజెపితో



అలియన్స్ ఉండటం వల్ల ఎన్నికల్లో మాకు నా పోటీ చేయడానికి అవకాశాలు లేకుండా పోయినందువల్ల ఈరోజు నేను బయటకు వచ్చి ఇండిపెండెంట్గా నామినేషన్ వేయడం జరిగిందని తిలిపారు. ..ఓటుకు నోటు లేదు ఈరోజు నా నినాదంతో నేను ముందుకెళ్ళాను ఇప్పుడున్న ప్రజెంట్ పార్టీలన్నీ ఓటును డబ్బుతో కొనాలని చూస్తున్నారు అలానే ప్రజలు కూడా ఆ డబ్బులకు బానిస అయిపోయి ఓటు నమ్ముకుంటున్నారు ...అది చాలా దారుణమైన పరిస్థితి దయచేసి పేదవాళ్లందరూ వైపు నేను పని చేయడానికి ముందుకు వచ్చి ఉన్నాను . మహిళలపై ఎన్నో రకాలుగా దాడులు చేస్తున్నారు అలానే ప్రజాస్వామ్యం రక్షణ లేకుండా పోయింది.

## మార్చి 6న ఏపీ ఎన్నికలు..?

యదార్థవాది, విజయవాడ, 27 నవంబరు : పీలో అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ప్రస్తుతం ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఒక వైపు ఆ ఎన్నికల హడావుడిలో బిజీగా ఉన్నప్పటికీ కేంద్ర ఎన్నికల సంఘం వచ్చే ఏడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లు కూడా వేగంగా చేస్తున్నది. ఆ సార్వత్రిక ఎన్నికలతో పాటే ఏపీ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది మార్చిలోనే సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు ఆరంభించేసింది. ఇక ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే రాష్ట్రంలో ఎన్నికలకు సంబంధించి క్షేత్ర స్థాయి కార్యాచరణను ఎన్నికల సంఘం ఇప్పటికే దాదాపుగా పూర్తి చేసేసింది. ఈవీఎంలను జిల్లాలకు తరలిచినట్లు సమాచారం. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు ఎన్నికల షెడ్యూల్ ఫిబ్రవరి 2న విడుదలయ్యే అవకాశాలున్నాయి. అలాగే ఏపీలో మార్చి మొదటి వారంలోనే ఎన్నికలు జరుగుతాయని ఆ వర్గాలు చెబుతున్నాయి. మార్చి 6న ఏపీలో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని అంటున్నారు. ఇక ఏపీలో ఓటర్ల జాబితాను సవరించి ముసాయిదాను ప్రకటించడం కూడా పూర్తయిపోయింది. ఈ ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను స్వీకరించి డిసెంబర్ నాటికల్లా వాటిని పరిష్కరించే లక్ష్యంతో కేంద్ర ఎన్నికల సంఘం ఉంది. అసలు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో పాటే ఏపీ అసెంబ్లీకి కూడా ఎన్నికలు నిర్వహించే అవకాశాలున్నాయని గతంలో విస్తృతంగా ప్రచారం అయ్యింది. అప్పట్లోనే కేంద్ర ఎన్నికల సంఘం అందుకు అనుగుణంగా ఏర్పాట్లు కూడా చేసిందని అప్పట్లో రాజకీయవర్గాలలో జోరుగా చర్చ జరిగింది. అసలు ఏడాదిన్నర కిందటి నుంచే ఏపీలోని జగన్ సర్కార్ ముందస్తు ఎన్నికల ముచ్చటను తెరమీదకు తెచ్చింది. ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల స్వయంగా ఈ విషయాన్ని అప్పట్లో ప్రకటించారు. అయితే తరువాత రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆ ముచ్చట మరుగున పడింది. వాస్తవానికి జగన్ కూడా రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోవడం, ప్రభుత్వం ఫ్లాగ్ షిప్ గా భావిస్తున్న సంక్షేమ పథకాలకు కూడా నిధులు సమకూరు అవకాశం లేని పరిస్థితులు నెలకొనడంతో పథకాలు నిలిపివేసి ఇప్పటికే ఉన్న ప్రభుత్వ వ్యతిరేకతను మరింత పెంచుకునే కంటే.. అవి కొనసాగుతుండగానే ముందస్తుకు వెళ్లి లబ్ధి పొందాలని జగన్ భావించినట్లు అప్పట్లో పరిశీలకులు విశ్లేషించారు. ప్రభుత్వ అడుగులు కూడా ముందస్తు దిశగానే పడుతున్నాయని అప్పట్లో రాజకీయ వర్గాలలో కూడా పెద్ద ఎత్తున చర్చ జరిగింది. అయితే ముందస్తుకు కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ రాకపోవడంతో ముందస్తు మాట వెనుకకు వెళ్లి పోయింది. ఈ నేపథ్యంలోనే మూడు నెలల కిందట జగన్ స్వయంగా వచ్చే ఏడాది మార్చిలో ఏపీ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని ప్రకటించి, అందుకు సన్నద్ధం కావాల్సిందిగా పార్టీ నేతలు, శ్రేణులకు పిలుపు ఇచ్చారు. ఇప్పుడు కేంద్ర ఎన్నికల సంఘం వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు మార్చి మొదటి వారంలోనే ఏపీ ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ ఏర్పాటు చేస్తున్నది. వచ్చే ఏడాది ప్రథమార్థంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లలో భాగంగానే ఏపీలో ఎన్నికల ఏర్పాటుకు కూడా వేగంగా చర్యలు తీసుకుంటోంది. ఏపీలో అసెంబ్లీ ఎన్నికల దిశగా ఇప్పటికే ఈసీ వేగంగా అడుగులేస్తోంది. ముందు జమిలి ఎన్నికల నిర్వహణకు వీలుగా ఏర్పాట్లు చేసుకున్న ఈసీ.. అనంతరం కేంద్రం మందుకు రాకపోవడంతో అసెంబ్లీ గడువు ముగిశాక ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే ఆగస్టులో ప్రారంభించిన ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. ఇప్పటికే కొత్త ఓటర్ల నమోదు పూర్తి చేసిన ఎన్నికల సంఘం.. తాజాగా ముసాయిదా ఓటర్ల జాబితాను వెల్లడించింది. డిసెంబర్ నెలలో వాటిలో అభ్యంతరాల్ని డిసెంబర్ వరకూ స్వీకరించి అనంతరం వాటిని పరిష్కరించనుంది. ఆ తర్వాత జనవరి మొదటివారంలోనే తుది ఓటర్ల జాబితాను ప్రచురించబోతోంది.

దీని ఆధారంగా వచ్చే ఏడాది ప్రథమార్థంలో ఏపీ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతోంది. ఇదే క్రమంలో వచ్చే ఏడాది మార్చిలో ఏపీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని ఏపీ ముఖ్య ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా తాజాగా సంకేతం ఇచ్చారు. ఈ లెక్కన మార్చిలో ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ వస్తే ఏప్రిల్ లోనే ఎన్నికలు ఉండొచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు కూడా కేవలం షెడ్యూల్ ప్రకటించిన నెల రోజుల్లోనే ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఇదే క్రమంలో ఏపీలోనూ షెడ్యూల్ ప్రకటన తర్వాత నెల రోజుల వ్యవధిలోనే ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. ఈ మేరకు ఈసీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది.



యదార్థవాది, తిరుపతి, 27 నవంబరు : తిరుమల శ్రీవారి దర్శనార్థం ఆదివారం రాత్రి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ప్రధాని నరేంద్ర మోడీకి కి ఘన స్వాగతం లభించింది. గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి కె. నారాయణస్వామి, రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, డా.ఎం. గురుమూర్తి, ఎన్.రెడ్డెప్ప , జి.వి.ఎల్.నరసింహారావు, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,ఎం. ఎల్.సి బల్లి కళ్యాణ్ చక్రవర్తి, శాసన సభ్యులు వర ప్రసాద్ రావు ఆదిమూలం , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె ఎస్.జవహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర రెడ్డి . నగర మేయర్ శిరీష , కమిషనర్ హరిత, బిజెపి నాయకులు, స్వాగతం పలికినవారిలో వున్నారు.

## దేవుడి సాక్షిగా హమీలు నేరవేర్చుతా



యదార్థవాది, మహేశ్వరం, 27 నవంబరు : మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చనగారి లక్ష్మారెడ్డి సోమవారం శివగంగ ఆలయంలో పార్టీ గ్యారంటీ,మ్యానిఫాస్ట్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహేశ్వరం శివాలయం లో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలు, పార్టీ డిక్లరేషన్లు, మరియు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లను దేవుడి దగ్గర పెట్టడం జరిగింది. నియోజకవర్గ అభ్యర్థి కేఎల్ఆర్ గారి తో పాటు నాయకులు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ అనుభంద విభాగాల నాయకులు, బూత్ కమిటీ సభ్యులు అందరు కలిసి దేవుడి సాక్షిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చెప్పిన హామీలన్ని నెరవేరుస్తామనే ప్రతిజ్ఞ చేశారు.

## ఇళ్ల స్థలాలపై మాట తప్పిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

యదార్థవాది, రాజేంద్రనగర్, 27 నవంబరు : రాజేంద్రనగర్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రచారానికి మరో ఒక్కరోజు మాత్రమే గడువు మిగిలి ఉండడంతో ప్రచారంలో దూకుడును పెంచిన ఆయన గల్లీ గల్లీలో ప్రచారాన్ని ఉధృతం చేశారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గొల్లపల్లి, తొండుపల్లి, ఊటుపల్లి ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించిన తోకల శ్రీనివాస్ రెడ్డి రోడ్ షో ద్వారా జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి యువనేత ప్రవీణ్ ఆధ్వర్యంలో తోకల శ్రీనివాస్ రెడ్డికి అపూర్వ రీతిలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గొల్లపల్లిలో ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్ లో మాట్లాడిన తోకల శ్రీనివాస్ రెడ్డి అధికార పార్టీ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 15 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉండి స్థానిక ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇస్తానని మాట తప్పారని రాజేంద్రనగర్ బీజేపీ అభ్యర్ది తోకల శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. అలాంటి వ్యక్తికి మరోసారి ఓటు వేయాల్సిన అవసరం ఉందా అని ఆయన ప్రజలను ప్రశ్నించారు. యువకుడు విద్యావంతుడు అయిన తనకు ఒకసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి అసెంబ్లీకి పంపిస్తే గొల్లపల్లి ప్రజల ఇళ్లస్థలాల సమస్యను తప్పకుండా పరిష్కరిస్తానని తోకల శ్రీనివాస్ రెడ్డి భరోసా ఇచ్చారు. మరోవైపు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఊటుపల్లిలో స్థానిక కౌన్సిలర్ కొండా ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో తోకల శ్రీనివాస్ రెడ్డి రోడ్ షోకు ఘనంగా స్వాగతం పలికారు.

## చైనాలో ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో అప్రమత్తమైన భారత ప్రభుత్వం

యదార్థవాది, న్యూఢిల్లీ, 27 నవంబరు : చైనాలో ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. అక్కడ నెలకొన్న తాజా పరిస్థితుల్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ తెలిపారు. ఈ మేరకు దేశంలోని అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేశారు చైనాలో కేసుల పెరుగుదల వల్ల భారత్‌కు వచ్చే ప్రమాదమేమీ లేదని స్పష్టం చేశారు. అయితే, ఎలాంటి పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకైనా సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజారోగ్యం, ఆసుపత్రి సంసిద్ధత చర్యలను వెంటనే సమీక్షించాలని ఆదేశించారు.చైనా పరిస్థితులు ఇక్కడ సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలు, ఇతర ఏర్పాట్లపై సమీక్ష చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సూచించారు.

ఆసుపత్రుల్లో పడకలు, మందులు, ఆక్సిజన్ సదుపాయాలు, టెస్టింగ్ కిట్లు వంటివి తగినన్ని అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. తీవ్రమైన శ్వాసకోశ సమస్యలు, ఇన్ ఫ్లుయెంజా వైరస్‌లతో బాధపడేవారి నమూనాలను ల్యాబ్స్‌కు పంపించాలని సూచించారు. మూడేళ్ల క్రితం ప్రపంచాన్ని గడగడ లాడించిన కరోనా మహమ్మారి కి పుట్టినిల్లయిన చైనా లో మరో కొత్త వైరస్ వ్యాప్తి ఇప్పుడు ఆందోళన కలిగిస్తోంది.

ప్రజలు క్యూ కడుతున్నారు. వజ్రాల కోసం రోజుల తరబడి పొలాల్లోనే వెతుకులాట ప్రారంభించారు.కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండలం జొన్నగిరిలో రైతు తన పొలంలో కంది పంట సాగు చేస్తుండగా, కొత్తగా ఉన్న రాయి దొరికింది. అలా దొరికిన రాయిని జొన్నగిరికి చెందిన వజ్రాల వ్యాపారికి చూపించగా అది వజ్రం అని ఆ రైతుకు చెప్పడంతో అతని ఆనందానికి హద్దులు లేకుండా పోయింది. అందరు తమ పరిధిలో వజ్రాలు దొరుకుతున్నాయి అంటే అదృష్టం ఉండాలి అనుకునే వాడిని.. ఆలాంటి తనకే వజ్రం దొరకడం చాలా సంతోషంగా ఉందని ఆ రైతు ఆనందం వ్యక్తం చేశారు.దానిని వజ్రాల వ్యాపారి 6 లక్షల రూపాయలకు కొనుగోలు చేశారు. తనకు రెండు ఎకరాలు పొలం ఉందని కొందరు రైతులు జొన్నగిరి, పగిడిరాయి, కొత్తూరు,పెరవలి ప్రాంతాల్లో వజ్రాలు దొరుకుతున్నాయి అంటే నేను చాలాసార్లు అన్వేషించాను. అయితే నాకు ఎప్పుడు వజ్రం లభించలేదు. మొట్టమొదటిసారిగా పొలం పనులు చేస్తున్న నాకు రాయి కొత్తగా కనిపించడంతో ఆ రాయి తీసుకెళ్లి వజ్రాల వ్యాపారం చేసే వారికి చూపించాను. అతను ఇది వజ్రం అని తేల్చి ఆరు లక్షల రూపాయలు నగదు ఇవ్వడంతో రైతు ఆనందంలో మునిగిపోయారు.ఈ ఖరీఫ్ సీజన్లో ఇప్పటి వరకు 28 వజ్రాలు దొరికాయి అని, వారం రోజులలో రెండు విలువైన వజ్రాలు దొరకడంతో కర్నూలు, బళ్లారి, గుంటూరు, హైదరాబాద్ నుండి వజ్రాల కోసం అధిక సంఖ్యలో తమ గ్రామానికి వస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే.. వజ్రం దొరికిన రైతు కుటుంబంలో ఆనందం వికసించింది.

## హైదరాబాద్ నుంచి డ్రిల్లింగ్ మిషన్

**యదార్థవాది, డెహ్రాడూన్, 27 నవంబరు :** ఉత్తరాఖండ్ రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. ఉత్తరాఖండ్లోని సొరంగంలో చిక్కుకున్న 41 మంది కార్మికులను మరికొన్ని గంటల్లో బయటకు తీసుకొచ్చే అవకాశాలున్నాయి. అమెరికన్ ఆగర్ డ్రిల్లింగ్ మిషన్ ద్వారా 800 మిల్లీ మీటర్ల వ్యాసం ఉన్న పైపులను 45 మీటర్ల మేర శిథిలాల గుండా సమాంతరంగా ప్రవేశపెట్టారు. గత రాత్రి స్టీల్ మెష్ పైపునకు అడ్డుపడడంతో పైపులైన్‌ను ప్రవేశపెట్టే ప్రక్రియ నిలిచి పోయింది. మెషన్‌ను గ్యాస్ కట్టర్లతో కట్ చేసి.. ఉదయానికి పూర్తిగా తొలిగించారు. ఇప్పుడు ఆఖరి పైపును శిథిలాల ద్వారా కార్మికులు ఉన్న చోటకు చేర్చారు. కార్మికులను బయటకు తీసుకొచ్చేందుకు ఎన్డీఆర్ఫ్ బృందం సిద్ధంగా ఉన్నారు. ఈ మేరకు వారు ముందే ట్రయల్ నిర్వహించారు. ఇది ఎంతో ఆసక్తికరంగా సాగింది. ప్రత్యేకంగా తయారు చేయించిన చక్రాల స్ట్రెచర్‌ను ఆక్సిజన్ కిట్‌తో పాటు కార్మికుడికి పంపనున్నారు. స్ట్రెచర్‌పై పడుకున్న కార్మికుడిని తాళ్ల సహాయంతో బయటకు లాగనున్నారు. ఒకరి తర్వాత ఒకరిని బయటకు చేర్చేలా ప్రణాళిక పూర్తి చేశారు. ఇందుకు విజయవంతంగా మాక్ డ్రిల్ నిర్వహించారు.ఇందుకోసం విదేశాల నుంచి నిపుణులతో పాటు అమెరికా నుంచి తెప్పించారు. కానీ ఆ మెషీన్ డ్రిల్లింగ్ చేస్తుండగానే విరిగిపోయింది. సొరంగంలోనే ఇరుక్కుపోయింది. ఇప్పుడు దాన్ని బయటకు తీసుకురావడమూ పెద్ద సవాలుగా మారిపోయింది. ఈ మెషీన్‌ని కట్ చేసేందుకు ఓ మెషీన్ అవసరమైంది. ఈ యంత్రాన్ని హైదరాబాద్ నుంచే తరలించారు. ప్లాస్మా కట్టర్ మెషీన్‌ని ప్రత్యేకంగా హైదరాబాద్ నుంచి తెప్పించారు. ఓ ఛార్టర్ ఫ్లైట్‌లో ఏపీలోని రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ నుంచి డెహ్రాడూన్‌లోని జాలీ గ్రాంట్ ఎయిర్‌పోర్ట్‌కి తరలించారు. అక్కడి నుంచే నేరుగా సిల్‌క్యారా సొరంగం వద్దకు తీసుకెళ్లారు. మైక్రో టన్నెలింగ్ ఎక్స్‌పర్ట్ క్రిస్ కూపర్ ఈ ఆపరేషన్‌ని పర్యవేక్షిస్తున్నారు. ఈ ప్లాస్మా కట్టర్ మెషీన్‌తో ఆగర్ మెషీన్ స్టీల్‌ని కట్ చేయనున్నారు. మరో 16 మీటర్ల మేర కట్ చేస్తే తప్ప ఆ మెషీన్‌ని పూర్తిగా సొరంగంలో నుంచి బయటకు తీసుకొచ్చే అవకాశం లేదని వెల్లడించారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కూడా ఈ ఆపరేషన్‌పై స్పందించారు. 14 మీటర్ల మేర ఇంకా కట్ చేయాల్సి ఉంది. ఆగర్ మెషీన్‌ని కట్ చేసి బయటకు తొలగించాల్సి ఉంటుంది. త్వరలోనే ఇది పూర్తవుతుంది. ఆ తరవాత మాన్యువల్ డ్రిల్లింగ్ మొదలవుతుందని- పుష్కర్ సింగ్ ధామి, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి తెలిపారు.సాంకేతికతంగా రెస్క్యూ ఆపరేషన్‌కి ఎన్నో సవాళ్లు ఎదురవుతున్నాయి. ఇదే ఆలస్యానికి కారణమవుతోంది. ముఖ్యంగా ఆగర్ మెషీన్ విరిగిపోవడం పెద్ద సమస్యగా మారింది. ప్రకారం...గత 24 గంటలుగా రెస్క్యూ ఆపరేషన్‌లో ఏ కదలికా లేదు.

## 15 లక్షల కిలోమీటర్లు ప్రయాణం చేసిన ఆదిత్య

**యదార్థవాది, బెంగళూరు, 27 నవంబరు :** చంద్రయాన్ - 3 తర్వాత భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మరో మిషన్ ఆదిత్య. సూర్యుడిపై అధ్యయనం చేసేందుకు ఆదిత్య మిషన్‌ను ఇస్రో చేపట్టింది. ఈ క్రమంలో ఆదిత్య ఎల్-1 ప్రయాణం తుది దశకు చేరుకుందని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. జనవరి 7 కల్లా ఆదిత్య వ్యోమనౌక ఎల్-1 పాయింట్‌కు చేరుకునేందుకు కావాల్సిన ఏర్పాట్లు పూర్తవుతాయని చెప్పారు. ప్రస్తుతం తుది ఏర్పాట్లను చేస్తున్నామని తెలిపారు.సెప్టెంబర్ 2న ఆదిత్య ఎల్1ను శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగించారు. 125 రోజుల్లో 15 లక్షల కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత సూర్యునికి సమీపంలో ఉన్న ఎల్-1 పాయింట్‌ను చేరుకునే లక్ష్యంతో దీన్ని ప్రయోగించారు. ఎల్-1 పాయింట్ నుంచి సూర్యుడి చిత్రాలను తీసి భూమికి పంపించనుంది. సూర్యుడిపై లోతుగా అధ్యయనం చేసేందుకు ఇవి ఇస్రోకు ఉపయోగపడనున్నాయి. ఇలాంటి కరెక్షన్‌ను ఇస్రో చేపట్టడం ఇదే తొలిసారి సెప్టెంబర్ 19న చివరిసారిగా ట్రాన్స్-లాగ్రాంజియన్ పాయింట్ 1 ఇన్సర్షన్ మాన్యువర్‌ను పూర్తి చేసిన తర్వాత దాని ట్రాక్‌ను సరిచేయడానికి ఇది అవసరమని ఇస్రో పేర్కొంది. ట్రాన్స్-లాగ్రాంజియన్ పాయింట్ చుట్టూ హాలో ఆర్బిట్ చొప్పించాల్సి వచ్చినట్లు ఇస్రో చెప్పింది. ట్రాజెక్టరీ కరెక్షన్ చేయడంతో ఆదిత్య-ఎల్1 అంతరిక్ష వాహక నౌక.. ఉద్దేశించిన మార్గంలో సాగుతోందనే విషయం నిర్ధారణకు వస్తుందని పేర్కొన్నారు. ఇంకొన్ని రోజుల్లో మాగ్నెటో మీటర్ మళ్లీ ఆన్ చేయనున్నట్లు వివరించింది. ఇదిలా ఉండగా.. ఆదిత్య-ఎల్1 మిషన్‌ను సెప్టెంబర్ 2న ఇస్రో చేపట్టిన విషయం తెలిసిందే.పీఎస్ఎల్ సీ-57 లాంచ్ వెహికిల్ నుంచి ఆదిత్య ఎల్-1ని ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ఏపీలోని శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగం నిర్వహించింది.

దళిత యువతి దేశవ్యాప్తంగా సంచలనానికి కేంద్ర బిందువు అయింది.

ప్రస్తుతం మన దేశ ఎన్నికలలో ధన ప్రభావం అధికంగా ఉన్నది. ప్రధాన పార్టీలు డబ్బున్న వ్యక్తులను మాత్రమే ఎన్నికల బరిలో నిలుపుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కూడా రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన విధంగా తమ సమస్యల సాధనకు అధికారమే పరిష్కారంగా భావించి ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా ప్రపంచాన్ని ఆకర్షించిన యువతి కర్నె శిరీష అలియాస్ బర్రెలక్క. ఎన్నికల్లో పోటీ చేసేందుకు డిపాజిట్ డబ్బులు కూడా లేని ఒక యువతి ఎన్నికల్లో ఎంతో తెగువతో నిలవడం అంటే ప్రజాస్వామ్యం పరిఢవిల్లడమే! మొక్కవోని ఆత్మవిశ్వాసంతో.. ప్రపంచవ్యాప్తంగా వచ్చిన సాంకేతిక విప్లవం ద్వారా బర్రెలక్కగా తనను తాను ప్రపంచానికి పరిచయం చేసుకొని, తెలంగాణలో నిరుద్యోగ సమస్యపై తనదైన శైలిలో ఆమె తెలిపిన నిరసన ప్రజల హృదయాల్లో ఒక స్థానాన్ని సంపాదించే విధంగా చేసింది. ఈ ప్రభుత్వంలో ఉద్యోగం సంపాదించడం ఎంత కష్టమో తెలియజేసే క్రమంలో... బర్రెలను కాచుకోవడమే మేలని, చదువుకుంటే పట్టాలొస్తాయి గానీ ఉద్యోగాలు రావంటూ ఆమె సోషల్ మీడియా వేదికగా చేసిన వ్యాఖ్యలు లక్షలాదిమంది నిరుద్యోగుల వేదనను, ఉద్యోగాలు తెచ్చుకుని తమ కుటుంబాలను పోషించుకునేందుకు పడుతున్న ఆవేదనను కళ్ళకు కట్టినట్లు చెప్పేందుకు ఆమె చేసిన



ప్రయత్నం ప్రభుత్వానికి సూటిగా తగిలింది. అందుకే ప్రభుత్వం ఆమెపై సుమోటోగా కేసులు పెట్టింది. గోరుచుట్టుపై రోకటి పోటులా నిరుపేద నేపథ్యంతో తినడానికే తిండిలేని ఆ కుటుంబం ప్రభుత్వ కేసులతో సతమతమయింది. కానీ పట్టుదల మొక్కవోని ఆత్మ విశ్వాసంతో అన్నింటిని అధిగమించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో ఓటును వజ్రాయుధంగా, అధికారాన్ని ప్రభుత్వాలపై ఎక్కుపెట్టే రామబాణంగా భావించిన ఆ యువతి ఎన్నికల్లో పోటీ చేయాలనే సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది. ప్రజాస్వామ్యవాదుల మన్ననలను అందుకుంది. ఒక జనరల్ నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలను వెచ్చించి గెలుపే పరమావధిగా పోటీపడుతున్న అభ్యర్థుల మధ్య ఒక దళిత నిరుపేద యువతి పోటీకి సై అనడం అంటే ఇది నిజంగా ప్రజాస్వామ్య గొప్పతనమే అని చెప్పాలి....

# అర్బన్‌లో ఓటింగ్ పై దృష్టి

**యదార్థవాది, హైదరాబాద్, 27 నవంబరు :** వాళ్ళంతా చదువుకున్న వారే, పొద్దున నుండి రాత్రి వరకు ఉరుకు -పరుగుల జీవితాలు. వాళ్ళదంతా సిటీ కల్చర్ - రాజకీయాలు, రాజకీయ నాయకుల పై విశ్లేషణ చేస్తారు. కానీ ఓటు మాత్రం వేయరు. ఈసారి జరిగే ఎన్నికల్లో అర్బన్ ప్రజలతో ఓటు వేహించాలని టార్గెట్ గా పెట్టుకుంది ఎలక్షన్ కమిషన్. ఇందులో ఐటీ సెక్టార్ ఉద్యోగులే ఎక్కువ. మరి ఎన్నో ఏళ్లుగా వస్తున్న సంప్రదాయాన్ని మార్చి ఎన్నికల సంఘం ట్రెండ్ సెట్ చేస్తుందా..? లేదా అనేదీ చర్చనీయాంశం.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నేపథ్యంలో 2014లో జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో అత్యధికంగా 73.20% పోలింగ్ నమోదైంది. 1983 నుంచి 2018 వరకు జరిగిన సాధారణ ఎన్నికల్లో అదే అత్యధిక పోలింగ్ శాతం. 1983 నుంచి జరిగిన 9 ఎన్నికల్లో సాధారణ ఎన్నికల ఓటింగ్ సరళిని పరిశీలిస్తే సగటున 67.57% పోలింగ్ నమోదైంది. ఈ సారి అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందనే అంచనాలున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 3.26 కోట్ల ఓటర్లు ఉన్నారు.ఈసారి ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేశారు. చనిపోయినవారి పేర్లు తొలగించడం, ఒకటికి మించిన నియోజకవర్గాల్లో ఓటు హక్కు ఉన్న వారిని గుర్తించి వారి కోరిక మేరకు ఏదో ఒకచోటనే ఓటర్ల జాబితాలో పేరు ఉంచి, మిగతా చోట్ల తొలిగించడం లాంటి చర్యలు చేపట్టారు. రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి అనర్హుల ఓట్లను తొలిగించారు. దీనికితోడు ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని కోరుతూ ప్రచారం చేస్తున్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు కూడా పోలింగ్ శాతం పెంపుదలపై దృష్టి సారించారు. దివ్యాంగులు, 80 ఏండ్లు దాటిన వారికి ఇంటి వద్దనే ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. ఇందులో భాగంగా 28 వేల మంది ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకున్నారు.1983 లో 67శాతంతో మొదలై ప్రతీ ఏటా ఒకటి రెండు శాతం పెరుగుతూ 2018 వరకు 73శాతానికి మాత్రమే చేరింది. అయితే ఇప్పుడు జరిగే ఎన్నికల్లో కనీసం 80శాతానికి పైగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకుంటుంది ఎలక్షన్ కమిషన్. ఎప్పుడూ రూరల్ ప్రాంతాల్లోనీ కొన్ని సెగ్మెంట్లలో 90శాతానికి పైగా పోలింగ్ శాతం ఉంటే అర్బన్ ప్రాంతాల్లో ఉన్న గ్రేటర్ హైదరాబాద్ లో మాత్రం 50శాతం దాటడం లేదు. ముఖ్యంగా నాంపల్లి నియోజకవర్గంలో 44శాతం, మలక్‌పేట్ సెగ్మెంట్‌లో 42, జూబ్లీహిల్స్ 45శాతం, చార్మినార్ 40, చంద్రాయణగుట్ట 46, యాకుత్‌పుర 41, సికింద్రాబాద్ 49, సికింద్రాబాద్ కంటోన్మెంట్ 48, ఎల్బీ నగర్ 49, శేరిలింగంపల్లి 48, బహదూర్ పురా 50, గోషామహల్ 58, కార్వాన్ 51, సనత్ నగర్ 52, ఖైరతాబాద్ 53, అంబర్ పేట్ 55 శాతం పోలింగ్ నమోదు అయింది. జిల్లాలోని ఉన్న అర్బన్ ప్రాంతాల్లో నిజామాబాద్ అర్బన్ 61 శాతం, వరంగల్ వెస్ట్ 58శాతం నమోదు అయింది.ఈసారి ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అర్బన్ ఓటు శాతంను పెంచాలని ఎలక్షన్ కమిషన్ ఏడాది ముందు నుంచే ప్రచారం చేస్తోంది. ఈసారి రూరల్ ఓట్లే కాకుండా, అర్బన్ ఓట్లు పెంచాలని మోడల్, ఉమెన్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. మరీ ఎలక్షన్ కమిషన్ ప్రయత్నాలు ఎంతవరకు ఫలిస్తాయో చూడాలి..!

# వైభవంగా కోటి దీపోత్సవం

**యదార్థవాది, ఇంద్రకీలాద్రి, 27 నవంబరు :** కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో కోటి దీపోత్సవాన్ని అత్యంత వైభ వంగా నిర్వహించారు.విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గమ్మ వారి ఆలయంలో ప్రదోషకాలంలో దీప ప్రజ్వ లనతో కోటి దీపోత్సవ కార్యక్రమం అత్యంత వైభ వంగా, కన్నుల పండుగ గా జరిగింది.ఆలయ ప్రాం గణంలో కోటి దీపాలను భక్తులు,ఆలయ సిబ్బం ది, బోర్డు సభ్యులు వెలిగించారు. దేదీప్యమైన వెలుగుల కాంతిరేఖల్లో ఇంద్రకీలాద్రి స్వర్ణ శోభితంగా వెలు గులు చిమ్మింది. రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే చిన్న గోపురం వద్ద ఏర్పాటుచేసిన జ్వాలా తోరణం వద్ద ఆలయ వైదిక కమిటీ సభ్యులు, ట్రస్ట్ బోర్డు సభ్యుల ఆధ్వర్యం లో ప్రత్యేక పూజలు నిర్వ హించి జ్వాలాతోరణాన్ని



వెలిగించారు. ఈ కోటిదిపోపోత్సవంలో పాల్గొనేందుకు, తిలకించేందుకు విశేష సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి,దీపాలు వెలిగించి అమ్మవారిని స్వామి వారి ని పెద్ద ఎత్తున దర్శించుకున్నారు.

# 5 గురికి ప్రాణదానం చేసిన మౌనిక

**యదార్థవాది, శ్రీకాకుళం, 27 నవంబరు :** తాను చనిపోతూ అవయవదానం ద్వారా మరో అయిదుగురుకి ప్రాణదానం చేసింది శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఓ యువతి అనుకోని ప్రమాదంలో గాయపడి బ్రెయిన్ డెడ్ అయిన శ్రీకాకుళం జిల్లాకు చెందిన మౌనిక అవయవ దానానికి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చిన తీరు ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచింది. గ్రీన్ చానల్ ను ఏర్పాటు చేసుకుని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు మౌనిక ఆర్గాన్స్ ను తరలించే కార్యక్రమం జిల్లాలో ఆదివారం జరిగింది. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం కొత్త పేట గ్రామానికి చెందిన బొడిగి మౌనిక. శ్రీకాకుళం నగరంలోని రైతుబజార్ కు సమీపంలో ఉన్న సచివాలయంలో వి.ఆర్.వో గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈనెల 22వ తేదీన శ్రీకాకుళం నగరంలోని డే అండ్ నైట్ కూడలికి సమీపంలోని వినాయక ఆలయం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వీఆర్వో మౌనిక తలకు బలమైన గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే అప్రమత్తమైన స్థానికులు వారి కుటుంబీకులకు సమాచారం అందించడంతో పాటు.. వైద్య చికిత్స అందేలా చేశారు. తొలుత శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రిలో, తదుపరి శ్రీకాకుళం మేడికవర్ ఆసుపత్రి, అనంతరం విశాఖపట్నం లోని అపోలో ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం తరలించినప్పటికీ అప్పటికే మౌనిక బ్రెయిన్ డెడ్ అయినట్టు వైద్యులు మౌనిక పరిస్థితిని ఆమె కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ క్రమంలో విశాఖ నుంచి తిరిగి శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రిలో మౌనికను చేర్పించారు. ఈ సమయంలో జెమ్స్ ఆసుపత్రి సిబ్బంది మౌనిక పరిస్థితిని మరోసారి ఆమె కుటుంబానికి తెలియజేసి.. అవయవధానం చేసే అవకాశంపై వారికి వివరించారు. మరికొందరి ప్రాణాలను కాపాడే అవకాశం ఉందని చెప్పగా అందుకు మౌనిక కుటుంబసభ్యులు అంగీకరించారు.ఓ వైపు తమ కుటుంబంలో విషాదం జరిగినా.. తమ కలల సౌధం కదలలేక మృత్యువుకు చేరువ అవుతున్న సమయంలోనూ వీఆర్వో



కుటుంబం గొప్ప నిర్ణయం తీసుకుంది. తమ కుమార్తె మరణించినా.. మరో అయిదుగురుకి ప్రాణం ఇచ్చే అవకాశం ఉందని తెలుసుకుని మౌనిక అవయవాలను దానం ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు. మౌనిక తల్లితండ్రులు అంగీకారం తెలపడంతో బ్రెయిన్ డెడ్ అయిన ఆమె అవయవాలను తరలించేందుకు ఆదివారం నాడు శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రి నుండి గ్రీన్ చానల్ ఏర్పాటు చేశారు. పోలీసులు, ఇతర ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుని కొన్ని గంటల లోనే మౌనిక అవయవాలను తరలించారు. మౌనిక గుండెను విశాఖపట్నం వరకూ రోడ్డు మార్గం గుండా తరలించి.. అక్కడి నుండి వాయు మార్గం ద్వారా తిరుపతి స్విమ్స్ ఆసుపత్రికి చేర్చారు. అదేవిధంగా ఒక మూత్ర పిండంను విశాఖపట్నం లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి, మరొకటి శ్రీకాకుళం జెమ్స్ లోని మరో రోగికి, రెండు కళ్ళను రెడ్ క్రాస్ కు అందించారు. విషాద సమయంలోనూ గొప్ప నిర్ణయాన్ని తీసుకున్న మౌనిక తల్లితండ్రులను అందరూ అభినందిస్తున్నారు. ప్రమాదవశాత్తూ కూతురు ప్రాణం పోయినా మరో అయిదుగురికి అవయవదానం చేయడం గొప్ప పని అంటూ మౌనికకు కన్నీటి వీడ్కోలు తెలుపుతున్నారు.



**యదార్థవాది, శ్రీకాళహస్తి, 27 నవంబరు :** తిరుపతి జిల్లాలో దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక పౌర్ణమి, చుక్కాని ఉత్సవాన్ని పురస్కరించుకుని ఆగమోక్తంగా సంకల్ప పూజలు నిర్వహించారు. కార్తీక మాసంలో పౌర్ణమి రోజున రాత్రి చుక్కాని ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగా ఆలయంలోని పెద్దనంది విగ్రహం వద్ద సంకల్ప పూజలు చేశారు. అనంతరం తాటిచెట్టును నిలబెట్టి పూజలు చేశారు. అమ్మవారి ఆలయం నుంచి బాల దీపాలను ఊరేగింపుగా తీసుకువచ్చి చుక్కాని వెలిగించారు. విశేష వేడుకను వీక్షించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివ చ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు. ఈఓ. కేవిస్ రామారావు బియ్యపు పవిత్రారెడ్డి మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ దీక్షా గురుకుల్ రాజేష్ నేతృత్వంలో ఈ పూజలు నిర్వహించారు. భక్తులు పాల్గొని చొక్కాని ఉత్సవాన్ని తిలకించి స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు అయ్యారు.

## భక్తులతో కిటకిటలాడుతున్న శైవక్షేత్రాలు



**యదార్థవాది, అమలాపురం, 27 నవంబరు :** కార్తీక మాసం రెండవ సోమవారం కావడంతో కోనసీమలోని శైవ క్షేత్రాలు భక్తులతో కిటికీటలాడుతున్నాయి. తెల్లవారుజాము నుంచి గోదావరి నది పాయలు లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ప్రసిద్ధ మురమల్ల వీరేశ్వర స్వామి ఆలయంలో, పలివెల ఉమా కొప్పేశ్వర స్వామి ,ముక్తేశ్వరం క్షణముక్తేశ్వర స్వామి ఆలయాలతో పాటు ఏకాదశరుద్రులు, పంచ సోమేశ్వర ఆలయాలు పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు.

## పెద్దకర్పాముల గ్రామానికి చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీ లో చేరిక

ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్



**యదార్థవాది, నాగర్ కర్నూల్, 27 నవంబరు :** మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో..ముందుకెళుతున్నటువంటి కాంగ్రెస్ పార్టీ యొక్క విధివిధానాలు నచ్చి.డిసెంబర్3 న వెలువడే పలితలలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అని పెద్దకొత్తపల్లి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు.పెద్ద కార్పముల గ్రామంలోని యువకులు అందరు .పెద్దకొత్తపల్లి సింగిల్ విండో వైస్ చైర్మన్ మెరుగు రాజు ఆధ్వర్యంలో , ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన ప్రతి కుటుంబానికి ఖచ్చితంగా రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం లో న్యాయం జరుగుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు..కులానికి మతానికి, అతీతంగా కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేస్తూ కొల్లాపూర్ నియోజకవర్గంలో జూపల్లి కృష్ణారావు అని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ ఫిర్యాదే రైతు బంధును ఆపింది

(మొదటి పేజీ తరువాయి భాగం)

విషయంలో పక్కనే ఉన్న కర్ణాటకను గుర్తు చేసుకోండి. తప్పిపోయి కాంగ్రెస్‌కి ఓటేస్తే మూడు లేదా ఐదు గంటల కరెంటే దిక్కయితది. రాహుల్ ప్రియాంకలు కర్ణాటకలో వంద రోజుల్లో రెండున్నర లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిండ్రు. కానీ ఇంతవరకు నోటిఫికేషన్ ఇయ్యలే. డబ్బాలో ఓట్లు పడంగనే రాహుల్, ప్రియాంకలు పోయి ఢిల్లీలో పడ్డరు. మనం జాగ్రత్త పడకపోతే ఇదే పరిస్థితి తెలంగాణకు వస్తది. కాంగ్రెస్ కి రైతులంటే కుళ్లు. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఒక్క పైసా ఇవ్వలే. కానీ కేసీఆర్ ఇస్తుంటే ఈసీకి ఫిర్యాదు చేసి రైతు బంధు ఆపిండ్రని అన్నారు. రైతులకు పెట్టుబడి సాయం చేస్తుంటే బిచ్చమేస్తున్నరని కాంగ్రెస్ చెప్తోంది. రైతు బంధుకు ఈసీ పర్మిషన్ ఇచ్చిందని చెప్పినా. ఇందులో కొత్త విషయం ఏం లేదు. కానీ కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ఎన్నికల కమిటీ ఛైర్మన్ నిరంజన్ రెడ్డి ఈసీకి ఫిర్యాదు చేసి రైతుల నోటికాడ బుక్క ఆపిండ్రు. ఎన్నిరోజులు ఆపుతరు. మూడు తారీకు తర్వాత వచ్చేది కేసీఆరే. తర్వాత రోజు టింగు టింగుమని పైసలు అకౌంట్ల పడతయి. రైతులతో మాది ఓటు బంధం కాదు పేగు బంధం. 2017లో రైతు బంధు ఇచ్చినప్పుడు ఓట్లు లేవు. ఓట్ల కోసం రైతు బంధు ఇవ్వట్లేదు. కర్ణాటకలో రైతు బంధును ఆపేసిన కాంగ్రెస్ పార్టీ అదే విధానాన్ని తెలంగాణలో అమలు చేస్తుంది. ఈ పార్టీకి రైతులు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.

యదార్థవాది NEWS తెలుగు దినపత్రిక



# 'ఫ్యామిలీ స్టార్' కోసం యానిమాల్ బ్యూటీ.. సర్ ప్రైజ్?



సంక్రాంతి రేసు నుంచి తప్పుకున్న 'ఫ్యామిలీ స్టార్' కొత్త రిలీజ్ డేట్ కోసం ఎదురు చూస్తున్నాడు. సంక్రాంతి రేసు నుంచి తప్పుకున్న 'ఫ్యామిలీ స్టార్' కొత్త రిలీజ్ డేట్ కోసం ఎదురు చూస్తున్నాడు. అలా అని షూటింగ్ అయితే ఆపలేదు. రీసెంట్ గా వీసా ఇష్యూస్ తో ఫారిన్ షెడ్యూల్ క్యాన్సిల్ అయిందనే విషయం వాస్తవమే కానీ ప్రజెంట్ ముంబైలో సాంగ్ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. కథ ప్రకారం ఫారెన్ లోకేషన్ డిమాండ్ లేకపోవడంతో పరుశురాం ఇక్కడే షెడ్యూల్ ప్లాన్ చేశాడు. ఎప్పుడూ సంక్రాంతి బరిలో కచ్చితంగా తన సినిమా ఉండేలా ప్లాన్ చేసుకునే దిల్ రాజు ఈసారి పంతం విడిచి పొంగల్ రేస్ నుంచి డ్రాప్ అవ్వాలని డిసైడ్ చేసుకున్నట్లు తెలుస్తోంది. సంక్రాంతి రేస్ నుంచి తప్పుకుంటున్నట్లు ఇంకా అఫీషియల్ అనౌన్స్మెంట్ ఏమీ రాలేదు. వచ్చేవరకు ఫ్యామిలీ స్టార్ కూడా పొంగల్ బరిలో ఉన్నట్టే. సినిమా రిలీజ్ కి ఇంకా టైం ఉన్నందున ఇందులో కొన్ని ప్రత్యేక ఆకర్షణలు జోడిస్తున్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఫ్యామిలీ స్టార్ మూవీలో నేషనల్ రష్మిక మందన్న క్యామియో రోల్ చేస్తుందట. టాలీవుడ్ లో రష్మిక కి అతి పెద్ద బ్రేక్ ఇచ్చిన డైరెక్టర్ పరుశురాం. 'గీత గోవిందం' తోనే రష్మిక కి స్టార్ స్టేటస్ వచ్చింది. ఈ సినిమా తర్వాత ఆమెకి వెనక్కి తిరిగి చూసుకునే అవకాశం రాలేదు. బ్యాక్ టు బ్యాక్ ఆఫర్స్ అందుకొని పాన్ ఇండియా హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకుంది. దానికి తోడు విజయ్ దేవరకొండ సినిమా అంటే రష్మిక నో చెప్పే ఛాన్స్ లేదు.

ఈ ఇద్దరి మధ్య ఎలాంటి బాండింగ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వీళ్ళ మధ్య సంథింగ్ సంథింగ్ నడుస్తోందని ఎంతో కాలంగా వార్తలు వస్తూనే ఉన్నాయి. కానీ వీళ్ళ రిలేషన్ గురించి ఇద్దరు ఇప్పటిదాకా బయటపడలేదు. ఒకవేళ ఫ్యామిలీ స్టార్ లో రష్మిక క్యామియో కన్ఫర్మ్ అయితే ఇది కాస్త సినిమాకి స్పెషల్ అట్రాక్షన్ అవుతుందని చెప్పడంలో సందేహం లేదు. గీత గోవిందం తో ఈ జంట చేసిన మ్యాజిక్ అంత త్వరగా మర్చిపోలేం. కాబట్టి వీరిద్దరూ మరోసారి కాసేపైనా అలరిస్తే అభిమానులకు అంతకంటే కావాల్సిందేముంది. వచ్చే ఏడాది మార్చిలో ఈ సినిమాని విడుదల చేయాలని అనుకుంటున్న మేకర్స్ జనవరి నెలాఖరు కూడా ఓ ఆప్షన్ గా పెట్టుకున్నారు. జనవరి చివరి వారంలో రిపబ్లిక్ డే కావడంతో బాలీవుడ్ నుండి హృతిక్ రోషన్ ఫైటర్, కోలీవుడ్ నుంచి విక్రమ్ తంగలాన్ ఇలాంటి సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. దాంతో ఫ్యామిలీ స్టార్ రిలీజ్ కు సంబంధించి నిర్మాతలు ఇంకా నిర్ణయం తీసుకోలేదు.

# పాన్ ఇండియా రేస్‌లో జోరున్న హీరోలు



ఇకపోతే ప్రభాస్ నటిస్తున్న వరుస పాన్ ఇండియా చిత్రాల కోసం నిర్మాతలు ఏకంగా 2000 కోట్లు ఖర్చు చేస్తున్నారన్న ప్రచారం ఉంది. టాలీవుడ్ అగ్ర హీరోల్లో ఊహించని విధంగా పాన్ ఇండియా రేస్ మొదలైంది. ఈ రేస్ లో డార్లింగ్ ప్రభాస్ ఇప్పటికే నంబర్ 1 గా ఉన్నాడు. బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా సినిమాలతో ప్రభాస్ వేడి తగ్గనీయడం లేదు. అతడి తర్వాత ఆ స్థానాన్ని కైవశం చేసుకునేందుకు ఎన్టీఆర్- చరణ్ - బన్ని పోటీపడుతున్నారు. రాజమౌళితో సినిమా చేస్తూ మహేష్ కూడా రేసులోకి వచ్చిన సంగతి తెలిసిందే. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ - హరిహర వీరమల్లుతో పాన్ ఇండియా మార్కెట్ పై కన్నేసినా ఈ చిత్రం ఇప్పటికీ పూర్తి కాకపోవడం ఆశ్చర్యకరం.

ఇకపోతే ప్రభాస్ నటిస్తున్న వరుస పాన్ ఇండియా చిత్రాల కోసం నిర్మాతలు ఏకంగా 2000 కోట్లు ఖర్చు చేస్తున్నారన్న ప్రచారం ఉంది. ప్రభాస్ ఇప్పటికిప్పుడు సలార్ 1- సలార్ 2, కల్కి, స్పిరిట్, మారుతితో ప్రాజెక్ట్ లు చేస్తున్నాడు. వీటన్నిటి కోసం 2000 కోట్లు ఖర్చవుతుందని అంచనా. కేవలం సలార్ కోసమే 600 కోట్లు పైగా ఖర్చు చేస్తుండగా, సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలోని కల్కి 2898 కోసం ఇంతకు డబుల్ ఖర్చు చేస్తున్నారన్న ప్రచారం కుంది. ఇతర సినిమాలకు కలుపుకుని ఓవరాల్ గా అంత భారీ మొత్తం పెడుతున్నారు. ప్రభాస్ నటిస్తున్న సినిమాలన్నిటికీ (పై నాలుగింటికి) 3500 -4000 కోట్ల వరకూ బిజినెస్ చేస్తారని ఒక అంచనా.

ప్రభాస్ తర్వాత మళ్లీ ఆ రేంజులో పాన్ ఇండియా సినిమాలు చేస్తున్నది ఎవరు? అంటే ఎన్టీఆర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. యంగ్ యమ జోరు చూస్తుంటే అతడు తగ్గేదేలే అంటూ దూసుకుపోతున్నాడు. దేవర రెండు భాగాలకు 300 కోట్లు ఖర్చు చేస్తుండగా, యష్ రాజ్ ఫిలింస్ వార్ 2 కోసం 500-600 కోట్లు బడ్జెట్ పెడుతున్నారు. ఎన్టీఆర్ 31 చిత్రం ప్రశాంత్ నీల్ - మైత్రి కాంబినేషన్ లో ఉంటుంది. దీనికోసం 300- 400 కోట్లు ఖర్చవుతుందని అంచనా. సుమారుగా 1400 కోట్ల వరకూ తారక్ కోసం నిర్మాతలు బడ్జెట్లు పెడుతున్నారు. దానికి డబుల్ బిజినెస్ చేస్తారనడంలో సందేహం లేదు. ఆర్.ఆర్.ఆర్ తో పాన్ ఇండియా స్టార్ గా ఎదిగిన ఎన్టీఆర్ ఇప్పుడు తెలివైన గేమ్ ఆడుతున్నాడు.

అయితే చరణ్- బన్ని రేసులో లేరా? అంటూ ఆసక్తికర చర్చ ఇటీవల మొదలైంది. రామ్ చరణ్ ప్రస్తుతం శంకర్ తో సినిమాపైనే ఫోకస్ పెట్టాడు. శంకర్ మూవీ గేమ్ ఛేంజర్ బడ్జెట్ 200కోట్లు ఉంటుందన్న ప్రచారం ఉంది. ఇందులో 7 నిమిషాల యాక్షన్ బ్లాక్ కోసం 70కోట్లు ఖర్చు చేయించాడన్న ప్రచారం ఉంది. అరుదైన లొకేషన్లలో భారీ ట్రైన్ ఎపిసోడ్.. హార్స్ రైడింగ్ ఎపిసోడ్ వగైరా వాటి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టారు. చరణ్ కెరీర్ లో బెస్ట్ బడ్జెట్ సినిమాల్లో ఒకటిగా ఇది నిలవనుంది. అయితే శంకర్ తో మూవీ తర్వాత చరణ్ ఎవరితో సినిమా చేస్తాడు? అన్నదానిపై ఎలాంటి స్పష్టతా రాలేదు.

మరోవైపు పుష్ప 2 తో పాన్ ఇండియా స్టార్ డమ్ ని పర్మినెంట్ చేయాలని అల్లు అర్జున్ పంతంతో ఉన్నాడు. అతడు సీక్వెల్ కోసం చాలా కసిగా పని చేస్తున్నాడు. ఐకాన్ స్టార్ అన్న బిరుదును సార్థకం చేసుకునేందుకు అతడి ఎత్తుగడలు అతడికి ఉన్నాయి. సుకుమార్ ఈ ప్రాజెక్ట్ కోసం రేయింబవళ్లు ఎంతో హార్డ్ వర్క్ చేస్తున్నారు. మరోవైపు దర్శకధీరుడు ఎస్.ఎస్.రాజమౌళితో సినిమాని ప్రకటించి మహేష్ బాబు కూడా పాన్ ఇండియా రేస్ లోకి దూకాడు. రాజమౌళితో ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ మూవీ రెండు భాగాలుగా తెరకెక్కుతుందని ఇది హాలీవుడ్ లో కూడా రిలీజవుతుందని ప్రచారం ఉంది. దీంతో టాలీవుడ్ లోని అరడజను పాన్ ఇండియా స్టార్ల నడుమ రేసింగ్ వేడెక్కిస్తోంది. అయితే ఈ రేస్ లో ప్రస్తుతానికి ప్రభాస్- ఎన్టీఆర్ ఇతరుల కంటే జోరుమీదున్నారన్న ప్రచారం సాగుతోంది.

# సమంత బ్రేక్ తో బుట్టబొమ్మకి ఓ ఆఫర్



తక్కువ సమయంలోనే ఎక్కువ మంది స్టార్ హీరోలకు జోడీగా నటించి అరుదైన రికార్డ్ ను సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. టాలీవుడ్ లో చిన్న సినిమాలతో ఎంట్రీ ఇచ్చి కెరీర్ ఆరంభంలో పెద్దగా సక్సెస్ లను దక్కించుకోలేక పోయిన పూజా హెగ్డే ఎప్పుడైతే అల్లు అర్జున్ కి జోడీగా డీజే టిల్లు సినిమాలో నటించిందో అప్పటి నుంచి స్టార్ హీరోయిన్ గా మారిపోయింది. తక్కువ సమయంలోనే ఎక్కువ మంది స్టార్ హీరోలకు జోడీగా నటించి అరుదైన రికార్డ్ ను సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. ఒకానొక సమయంలో వరుసగా పెద్ద హీరోల సినిమాలు కమిట్ అవ్వడం తో కొందరు హీరోలకు డేట్లు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. అలాంటి పరిస్థితి నుంచి ఇప్పుడు ఒక్క సినిమా ఆఫర్ కూడా చేతిలో లేని పరిస్థితికి పూజా హెగ్డే వచ్చింది. గుంటూరు కారం, ఉస్తాద్ భగత్‌సింగ్ సినిమాలతో పాటు రెండు హిందీ సినిమాల్లో కూడా నటించే అవకాశం దక్కినట్లే దక్కి మిస్ అయ్యింది.

పూజా హెగ్డే కెరీర్ ఖతం అనుకుంటున్న సమయంలో అనూహ్యంగా నానికి జోడీగా సరిపోద శనివారం సినిమాలో ఎంపిక చేస్తారట అనే ప్రచారం జరిగింది. అయితే ఆ సినిమాలో నానికి జోడీగా ప్రియాంక అరుల్ మోహన్ ను ఎంపిక చేయడంతో బుట్టబొమ్మ పూజా హెగ్డేకి మళ్లీ నిరాశే మిగిలింది. మొత్తానికి పూజా హెగ్డే కి అక్కడ ఇక్కడ ఎక్కడ కూడా ఆఫర్లు లేక పోవడంతో సోషల్ మీడియాతో బిజీ అయింది. ఇలాంటి సమయంలో పూజా హెగ్డే కి తెలుగు లో ఓ ఆఫర్ తలుపు తట్టిందనే వార్తలు వస్తున్నాయి. సిద్దు జొన్నలగడ్డ హీరోగా నందిని రెడ్డి దర్శకత్వంలో ఒక సినిమా రాబోతుందని చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ దాదాపుగా పూర్తి అయింది. కీలక పాత్రలో సమంత ను తీసుకోవడం జరిగింది. కథ నచ్చడంతో పాటు నందిని రెడ్డి తో ఉన్న సన్నిహిత్యంతో సమంత నటించేందుకు ఓకే చెప్పింది. సమంత పలు కారణాల వల్ల ఏడాది బ్రేక్ తీసుకున్న విషయం తెల్సిందే. దాంతో ఆమె వచ్చిన తర్వాత సిద్దు, నందిని రెడ్డి సినిమా ఉంటుందని అంతా అనుకున్నారు. కానీ సమంత వచ్చే వరకు వెయిట్ చేయకుండా.. ఆమె ప్లేస్ లో బుట్టబొమ్మ పూజా హెగ్డే తో లాంగించేయాలని నందిని రెడ్డి నిర్ణయించుకున్నారని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. ఇటీవల సిద్దు, నందిని రెడ్డి కాంబో మూవీ నిర్మాత మారాడు. ప్రాజెక్ట్ చేతులు మారడంతో పాటు హీరోయిన్ కూడా మారిందని ప్రచారం జరుగుతోంది. నిర్మాత మరియు హీరోయిన్ మారడంతో వెంటనే ఈ సినిమా పట్టాలెక్కే అవకాశాలు ఉన్నాయి అంటున్నారు. సిద్దు టిల్లు స్క్వేర్ విడుదల అవ్వడమే ఆలస్యం నందిని రెడ్డి మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయట. నిర్మాత, హీరోయిన్ విషయంలో నందిని రెడ్డి క్లారిటీ ఇవ్వాల్సి ఉంది.

# రెడ్ హాట్ అందంతో రకుల్



తాజాగా ఇలా రెడ్ హాట్ డ్రెస్ లో క్లీ వేజ్ షో చేస్తూ కుర్రకారును కవ్విస్తూ అందంగా కనిపించింది. దాంతో ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. కెరటం సినిమా తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. మొదటి సినిమా తో పెద్దగా గుర్తింపు దక్కించుకోలేక పోయింది. కానీ ఆ తర్వాత దక్కిన ఆఫర్లు మరియు హిట్స్ కారణంగా తక్కువ సమయంలోనే స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మారింది అనడంలో సందేహం లేదు. టాలీవుడ్ యంగ్ స్టార్ హీరోల అందరితో కూడా సినిమాలు చేసిన ఘనత ఈ అమ్మడికి దక్కింది. తక్కువ సమయంలో ఎక్కువ మంది స్టార్ హీరోలతో సినిమాలు చేసిన ఈ అమ్మడు అంతే తక్కువ సమయంలో సినిమా ఇండస్ట్రీ నుంచి కనిపించకుండా పోయింది. తెలుగు సినిమాల్లో కనిపించకున్నా కూడా సోషల్ మీడియాలో ఇలాంటి హాట్ ఫోటో షూట్స్ తో రెగ్యులర్ గా వైరల్ అవుతూ ఉంటుంది. తాజాగా ఇలా రెడ్ హాట్ డ్రెస్ లో క్లీ వేజ్ షో చేస్తూ కుర్రకారును కవ్విస్తూ అందంగా కనిపించింది. దాంతో ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. సౌత్ లో పెద్దగా ఆఫర్లు లేకపోయినా బాలీవుడ్ లో వరుస సినిమా ఛాన్స్ లు వచ్చాయి అనుకున్న ఈ అమ్మడికి ఆ ఆనందం కూడా మూడు నాళ్ళ ముచ్చటే అయింది. తక్కువ సమయంలో అక్కడ కూడా ఆఫర్లు తగ్గాయి. దాంతో ఇలా హాట్ ఫోటో షూట్స్ తో మళ్లీ జనాల్లో నిలిచేందుకు, ఫిల్మ్ మేకర్స్ దృష్టిని ఆకర్షించేందుకు ప్రయత్నాలు చేస్తోంది.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL / 2023/ 85376 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.